
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 219 | ది. 5-11-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# దేశంలో ఉత్తమ స్పోర్ట్స్ పాలసీగా ఏపీ నూతన క్రీడా పాలసీ



- రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో పాలసీ రూపకల్పన
- ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 2 నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం
- ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్ విజేతలకు ఇచ్చే ప్రోత్సాహకం భారీగా పెంపు
- ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధిస్తే ఇచ్చే ప్రోత్సాహకం రూ.75 లక్షల నుండి రూ.7 కోట్లకు పెంపు
- స్పోర్ట్స్ ఫర్ ఆల్ విధానంతో నూతన క్రీడా పాలసీకి సీఎం చంద్రబాబు ఆమోదం

**అమరావతి,నవంబర్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుందని సీఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ తో పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్ లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్ లో గ్రేడ్ 3 కోచ్ ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా.....ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహాలు ప్రతిపాదించారు.

**పతకాలు సాధించే క్రీడాకారులకు భారీ ప్రోత్సాహకాలు..** పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు. ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా...దీన్ని ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా.....ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలంపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పథకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పథకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు.

# పట్టు బిగిస్తున్న పవన్ - ఢిల్లీ బిగ్ గేమ్, టీడీపీ అలర్ట్..!!



**విజయవాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** జమిలి ఎన్నికల వేళ ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి పొత్తు కొనసాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. ఇదే ఇప్పుడు పవన్ కు వరంగా మారుతోంది. బీజేపీ సైతం ఏపీ పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తోంది. గతం కంటే భిన్నంగా ఏపీకి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పొత్తులో ఉంటూనే పవన్, బీజేపీ రాష్ట్రంలో బలం పెంచుకునే వ్యూహాలు అమలు చేస్తున్నాయి. పవన్ చుట్టూ రాజకీయం తిరుగుతోంది. ఢిల్లీ కేంద్రంగా బిగ్ గేమ్ నడుస్తోంది. దీంతో, టీడీపీ అలర్ట్ అయింది.

**మారుతున్న రాజకీయం..** జమిలి ఎన్నికల దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో కూటమి ప్రభుత్వానికి ఈ మేరకు స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయి. దీంతో, పాలనా వ్యవహారాలతో పాటుగా సంక్షేమ పథకాల అమలు పై చంద్రబాబు వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇక..కూటమికి ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న జగన్ పైన గురి పెట్టారు. నాలుగు వైపులా ఉక్కిరి బిక్కిరి చేసే వ్యూహాల ను అమలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మూడు పార్టీల పొత్తు కొనసాగాలని.. మూడు పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పదే పదే సూచిస్తున్నారు. కానీ, క్షేత్ర స్థాయిలో మాత్రం టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.

**పవన్ పక్కా ప్లాన్..** టీడీపీ ప్రధాన పార్టీగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోంది. చంద్రబాబు కు పవన్ పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. అదే సమయంలో బీజేపీ నాయకత్వంతోనూ సత్సంబంధాలు నడుపుతున్నారు. అదే సమయంలో వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ అడుగులు వేస్తున్నారు. టీడీపీ నుంచి క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కేడర్ ఇబ్బందుల పైన ఫిర్యాదులు వచ్చినా పవన్ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. టీడీపీ నేతలు రాజకీయంగా చేసే విమర్శల్లో పవన్ జోక్యం చేసుకోవటం లేదు. వివాదాలకు దూరంగా ఉంటున్నారు. కానీ, క్రెడిట్ దక్కే అంశాల్లో మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తన మద్దతు లేకుండా టీడీపీ ఒంటరిగా ముందుకు వెళ్లే అవకాశం లేకుండా పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నారు.

**ఎవరి లెక్కలు వారివే..** ఇటు సాధారణ జనంలోనూ పవన్ వద్దకు వెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయనే పాజిటివ్ అభిప్రాయం కలిగించటంలో జనసేనాని సక్సెస్ అయ్యారు. ఏపీలో పవన్ బలాలు - బలహీనతల పైన పూర్తి అవగాహన ఉన్న బీజేపీ ఏపీలో తమ భవిష్యత్ కోసం ఆచితూచి వ్యవహరిస్తోంది. పవన్ తో భవిష్యత్ బంధం మరింత బలంగా ఉండాలని కోరుకుంటోంది. ఏపీలో భవిష్యత్ రాజకీయం కోసం ప్రస్తుతం పూర్తి స్థాయిలో రాష్ట్ర అవసరాలకు సానుకూలంగా స్పందిస్తోంది. అయితే, చంద్రబాబు కోరుకుంటున్నట్లుగా కూటమిగా కొనసాగటానికి పవన్ కు అభ్యంతరం లేకపోయినా .. మరో విడత కూడా డిప్యూటీ సీఎంగానే ఉండాలంటే అందుకు పవన్ అంగీకరిస్తారా అనేది అసలు అంశంగా మారుతోంది. ఎన్నికల నాటికి ప్రజానాడికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని.. అప్పటి వరకు పవన్ -బీజేపీ తమ ఎదుగుదల దిశగా ఆలోచన చేస్తున్నారు. ఢిల్లీ ఆలోచన అర్థం చేసుకున్న టీడీపీ అప్రమత్తం అయింది. దీంతో, జమిలి పైన స్పష్టత వస్తే రాష్ట్ర రాజకీయం మరింత ఆసక్తి కరంగా మారటం ఖాయంగా కనిపిస్తోంది.


# అమరావతి అభివృద్ధి పనులకు తొలగిన అడ్డంకులు

- సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు క్లోజ్
- హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు నూతన టెండర్లు
- హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లు
- రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి
- రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**అమరావతి, నవంబర్ 4 (వార్తాప్రభ) :** అమరావతి అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న పాత టెండర్లను క్లోజ్ చేసే మార్గం సుగమం అయ్యిందని, త్వరలోనే నూతన టెండర్లను పిలిచే ప్రక్రియను ప్రారంభించి రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులను అన్నింటినీ పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు అధ్యక్షతన 39 వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని... ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి 2014-19 మధ్యకాలంలో రూ.41 వేల కోట్ల విలువైన టెండర్లను పిలిచి, వాటిలో దాదాపు రూ.35 వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు ప్రధాన రహదారులు,ఇతర రహదారులు, హైకోర్టు జడ్జిలు, మంత్రులు, అధికారుల వసతి గృహాల నిర్మాణాలకు సంబందించిన పలు పనులను చేపట్టడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ ఈ పనులన్నింటినీ నిర్వహించేందుకు ఏమాత్రము శ్రద్ద చూపకుండా వదిలేయడం జరిగిందన్నారు. పనులను ప్రారంభించిన పలు కాంట్రాక్టు ఏజన్సీలు నిర్వహించిన పనులకు కూడా బిల్లులను చెల్లించ కుండా పెద్ద ఎత్తున బకాయిలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పాత టెండర్లకు సంబందించిన పలు సమస్యలను పరిష్కరించిన తదుపరే నూతన టెండర్లను పిలవాలనే ఉద్దేశ్యంతో పాత టెండర్లను క్లోజ్ చేసేందుకు విధి విధానాలను రూపొందించేందుకై చీఫ్ ఇంజనీర్లతో కూడిన సాంకేతిక కమిటీని జూలై 24 న ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 23 పాయింట్లతో అక్టోబరు 29 న ఆ కమిటీ ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. నేటి సీఆర్డీఏ సమావేశంలో ఆ నివేదికపై పూర్తి స్థాయిలో చర్చించిన తదుపరి ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. కమిటీ సిఫార్సు చేసిన 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లను అన్నింటినీ క్లోజ్ చేసిన తదుపరి నూతన టెండర్లను పిలవడం జరుగుతుందన్నారు. హైకోర్టు, అసెంబ్లీ మినహా మిగతా పనులకు డిశంబరు 31 లోపు మరియు హైకోర్టు, అసెంబ్లీ భవన నిర్మాణాలకు జనవరి లోపు నూతన టెండర్లను పిలవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రానున్న మూడేళ్లలో అమరావతి అభివృద్ధి పనులు అన్నీ పూర్తి చేయడం జరుగుతుందని, ఐదేళ్లలో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో అమరావతి ఒకటిగా విరాజిల్లుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులకు సంబందించి ప్రపంచ బ్యాంక్ రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి అంగీకారం తెలిపిందని, అయితే వరద నివారణా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆ బ్యాంకు ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అమరావతి రాజధాని 217 చ.కి. కోర్ క్యాపిటల్ పరిధిలోను మరియు బయట పలు చోట్ల రిజర్వాయర్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్యాపిటల్ సిటీ పరిధిలో కొండవీటి, పాలవాగు, గ్రావిటీ కెనాల్ రిజర్వాయర్లను మరియు క్యాపిటల్ సిటీకి బయట నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరు మరియు ఉండవల్లి ప్రాంతాల్లో స్టోరేజ్ రిజర్వాయర్లను నెదర్లాండ్ డిజైన్ల ప్రకారం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఏపీలో టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల




**అమరావతి,నవంబర్ 4 (వార్తాప్రభ) :** ఏపీలో తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పుగోదావరి- పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 18వరకు నామినేషన్లు స్వీకరించి.. 19న నామినేషన్లను పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు నవంబర్ 21గా పేర్కొన్నారు. డిసెంబర్ 5 (గురువారం)న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించి.. డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ప్రకటనలో తెలిపారు. గతంలో తూర్పుగోదావరి-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పీడీఎఫ్ తరఫున గెలిచిన యూటీఎఫ్ నేత షేక్ సాబ్జీ గతేడాది డిసెంబర్ 15న రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన పదవీ కాలం 2027 మార్చి 29 వరకు ఉండటంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

# మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 22, 23 తేదీలలో కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగినుల 6వ సమావేశం
- జాతీయస్థాయిలో 200 మంది ప్రతినిధులు రాక
- మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై విస్తృత చర్చ
- పోస్టర్, లోగో ఆవిష్కరించిన శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణరావు, ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి




**విజయవాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** దేశ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై ఈనెల 22, 23 తేదీలలో 6వ జాతీయస్థాయి మహిళా సదస్సు మన నగరంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని శాసన మండలి సభ్యులు కె. లక్ష్మణరావు అన్నారు. విజయవాడ గాంధీనగర్ లోని ఎన్జీజీవో హోమ్ లో మహిళా సమావేశ నిర్వహణకు సంబంధించిన లోగో, వాల్ పోస్టర్లను ముఖ్య అతిధులు, ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, కార్యదర్శి సిహెచ్ పురుషోత్తమ నాయుడు, ఎ.ఐ.ఎస్. జి.ఇ.ఎఫ్. కన్వీనర్ ఎం. రాజ్యలక్ష్మి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల కాలంలో దేశంలోని మహిళల్లో ఆత్మస్థైర్యం పెరగడం శుభ పరిణామం అన్నారు. గత మూడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేలా అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి మాట్లాడుతూ నగరంలో తొలిసారిగా నిర్వహిస్తున్న మహిళా సదస్సుకు రాష్ట్ర ఎన్జీవో తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అఖిల భారత మహిళా ఉద్యోగుల విభాగం కన్వీనర్ ఐ.సుశీలా రాణి మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న శాఖలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలపై కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ మరియు కార్మికుల సంఘం మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో ఇబ్బందులపై గత ఐదు సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాలలో సదస్సులు నిర్వహించిందని తెలిపారు. ఈ దఫా తెలుగు రాష్ట్రాలలో నిర్వహించేందుకు కేంద్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు కనీస వసతులు కూడా లేకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అటువంటి సమస్యలను, సహేతుకమైన పరిష్కారాలను జాతీయ స్థాయి నాయకులు ఈ సదస్సులో చర్చిస్తారన్నారు. మహిళా ఉద్యోగులు సురక్షితమైన వాతావరణంలో ఉద్యోగ బాధ్యత నిర్వహించేందుకు, వారికి ఇబ్బంది కలిగిన సమయంలో చట్టపరంగా వారికున్న హక్కుల పట్ల అవగాహన కల్పించడం ఈ సదస్సు ముఖ్య లక్ష్యమన్నారు. పోరంకి సమీపంలోని మురళి గార్డెన్స్ లో నిర్వహించనున్న ఈ

# యాదవ కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరిస్తాం

- వివిధ సంస్థల నుంచి కోటిరూపాయల నిధులు మంజూరు చెపించిన ఏం.పి. బాల సౌరీ
- భూరీ విరాళం ప్రకటించిన రాష్ట్ర మంత్రులు కోలుసు పార్థసారథి,కొల్లు రవీంద్ర







**మచిలీపట్నం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** నగరంలో యాదవ కళ్యాణ మండపం నిర్మాణం ఎన్నో సంవత్సరాల కలని అది నెరవేరుతోందని, తన వంతుగా 25 లక్షల రూపాయలు సమకూరుస్తానని, వచ్చే కార్తీక మాసంలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నగరంలోని బలరామునిపేట గాంధీనగర్ పాఠశాల సమీపంలో రు. 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో తాత్కాలిక అంచనా వ్యయంతో నిర్మించనున్న యాదవ కళ్యాణ మండపాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఎంపీ వల్లభనేని బాలశౌరిలతో కలిసి శంకుస్థాపన చేశారు.స్థానిక యాదవ ప్రముఖులు,ప్రముఖ న్యాయవాది ఏ.వి.ఆర్.రాజు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కళ్యాణ మండపం పూర్తి చేయుటకు 3 కోట్ల రూపాయలు అవసరం ఉందని, ఇందుకోసం బీసీ కార్పొరేషన్ నుండి మరో ఒకటిన్నర కోటీ రూపాయలు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానన్నారు. తన మామయ్య పేరుతో 10 లక్షల రూపాయలు తన వంతుగా మరో 15 లక్షల రూపాయలు వెరసి 25 లక్షల రూపాయలను కళ్యాణమండపం భవన నిర్మాణానికి సమకూరుస్తానని అన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆశీస్సులతో, గ్రంధాలయ సంస్థ మాజీ జిల్లా మాజీ చైర్మన్ రోండి కృష్ణ యాదవ్ మరియు యాదవ నిర్మాణ కమిటీ పెద్దల నిరంతర కృషి వలన యాదవుల కల్యాణ మండపం నూరు శాతం పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే కార్తీక మాసంలోగా కళ్యాణ మండపం తప్పనిసరిగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. నగరంలో బీసీ భవన్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే అంబేద్కర్ భవన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం నిధులను తెచ్చేందుకు ఎంపి బాలాశౌరి కృషి చేస్తున్నారన్నారు. నగరంలో ఆవులు, గేదెలు సంచరిస్తు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా స్థానిక యాదవ సోదరుల విజ్ఞప్తి మేరకు ప్రమాదాల నివారణకు ఆవులు గేదెలను ఒక షెడ్డులో ఉంచే విధంగా గోకులాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి మాట్లాడుతూ శ్రీ కృష్ణ యాదవ కళ్యాణ మండపానికి తన వంతు సహాయంగా 15 లక్షల రూపాయల సొంత నిధులను అందజేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ప్రకటించారు. కళ్యాణ మండపం పూర్తి చేయుటకు ఇంకా ప్రభుత్వం నుండి మరికొన్ని నిధులు సమకూరుస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో సహా మానవ వనరుల శాఖ మంత్రివర్యులు లోకేష్ కు యాదవుల పట్ల వారి మనసులో ప్రత్యేక స్థానం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యలతో ఉన్నప్పటికీ నిధుల కోసం వారిని అడుగుదామని, వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. యాదవులకు, గొర్రెల కాపర్లు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, దళితులు తదితర బలహీన వర్గాల ప్రజలకు బ్యాంకులు నుండి తక్కువగా ఆర్థిక సహాయం అందుతుందని వీలైనంత ఎక్కువ ఆర్థిక సహాయం వారికి అందించేలా చూడాలని మంత్రి లోకేష్ ను కోరడం జరిగిందన్నారు. అందులకు మంత్రి సానుకూలంగా స్పందించి బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి వారికి విరివిగా రుణాలు అందించేలా చూస్తామన్నారు. రాజకీయాలకతీతంగా కళ్యాణ మండపం బ్రహ్మాండంగా అందరికీ ఉపయోగపడే విధంగా నిర్మించాలని, విష్పక్షపాతంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి కళ్యాణ మండపాన్ని త్వరగా పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం నిధులు సమకూర్చిన ఎంపీ బాలశౌరికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, జనసేన నేత బండి రామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈఈ ఎన్ రాయన్న, డి ఈ రంగనాథ స్వామి,టి. డి పి.నాయకులు బచ్చుల బోసు,బి. సి.నాయకులు చింతయ్య, సంఘ నాయకులు చిన బాబు,వేమూరి నాగార్జున,చల్లపల్లి సుబ్రహ్మణ్యం, తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు

**వార్తాప్రభ - పంచాంగం**

**5-11-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : చవితి 00:17 వరకు
నక్షత్రం : జ్యేష్ఠ 09:45 వరకు
వర్జ్యం : ఏమి లేదు
దుర్ముహూర్తం : 08:23 నుండి 09.08 వరకు
రాహుకాలం : 02.51 నుండి 04:17 వరకు
మంచి సమయం : 04.16, నవంబర్ 06 నుండి 05: 57, నవంబర్ 06 వరకు
సూర్యోదయం : 6:16 కి
సూర్యాస్తమయం : 5:43 కి

# రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది



**కోదూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు నిర్మాణం చేయటమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని కోదూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. 72 లక్షల రూపాయలతో జరుగుతున్న కోదూరు–రామకృష్ణాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులను సోమవారం స్థానిక కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నేతృత్వంలో నియోజకవర్గంలోని అన్ని రహదారులు అభివృద్ధి పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉల్లి శేషగిరిరావు, వేములపల్లి రాజేష్, దేవన బోయిన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు, గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జునరావు,ముద్దినేని చంద్రరావు, కడవకొల్లు శ్రీనివాసరావు, మేడా శివాజీ, తాత పోతురాజు, చింతల రమేష్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చాలి

● సిపిఎం నగర మహాసభ డిమాండ్ ● నగర కన్వీనర్ గా పలివెల వీరబాబు సహా 8 మందితో నూతన కమిటీ ఏర్పాటు





**కాకినాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని సిపిఎం నగర మహాసభ డిమాండ్ చేసింది. ఆదివారం జరిగిన సిపిఎం నగర మహాసభ త్రైవార్షిక విస్తృత సమావేశం అనంతరం జిల్లా నాయకుల పర్యవేక్షణలో సిపిఎం నూతన నగర కమిటీ ఏర్పడింది. పలివెల వీరబాబు పార్టీ నగర కన్వీనర్ గా మరియు కె.సత్తిరాజు, మలకా వెంకటరమణ, దుంపల ప్రసాద్, కె. నాగజ్యోతి, నాగాబత్తుల సూర్యనారాయణ, ఎం సూరిబాబు, సిహెచ్. వేణు తదితరులు నగర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ నగరంలో ప్రజా సమస్యలపై సిపిఎం తీర్మానాలను తెలియజేశారు. నగరంలో సొంత ఇల్లు లేక సామాన్య , మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ నేపథ్యంలో స్థలం ఉన్నవారికి ప్రభుత్వం 5లక్షలు రూపాయలు హౌసింగ్ లోన్ మంజూరు చేయాలని, ఉపాధికి ఇబ్బంది లేకుండా నగరాన్ని చేర్చి కాలనీలు నిర్మించాలన్నారు. కాకినాడ జగన్నాధపురం 3వ వంతెన మరియు అచ్యుతాపురం ఫ్లైఓవర్ నిర్మించి నగరంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలన్నారు. నగరంలో పాడైపోయిన ఇంటర్నల్ రోడ్లన్నీ పునర్నిర్మాణం చేయాలని, మెయిన్ డ్రైన్స్ పూడికలు ఎప్పటికప్పుడు తీయించి ముంపు నివారించాలన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పడకల స్థాయిని 2500 పెంచి వైద్య సేవలు మెరుగుపరచాలని , నగరపాలక సంస్థ కార్యాలయ నిర్మాణము త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగర విస్తరణ జరిగిన ప్రాంతాలలో మునిసిపల్ కార్పొరేషన్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. పిఆర్ ఒకేషనల్ కళాశాలకు భవనాలు నిర్మించాలని, నగరంలో అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలని , ఈఎస్ఐ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరుతున్నామన్నారు. కాకినాడ పోర్ట్ లో స్థానికులకు 75% ఉపాధి కల్పించాలని, మత్స్యవేట పై ఆధారపడిన వారికి, ట్రాన్స్పోర్ట్ , ముఠా కార్మికులు , షాపింగ్ మాల్స్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్పిటల్స్ లో పనిచేసే వారికి కనీస వేతనం 26,000 రూపాయలు అమలు చేయాలని, మున్సిపల్ కార్పొరేషన్, జిజిహెచ్, జె.ఎన్.టి.యు. కె.తదితర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. జి జి హెచ్ లో అక్రమంగా తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఐడియల్ కళాశాల , జిల్లా పరిషత్ సెంటర్ , పద్మప్రియ సెంటర్, జగన్నాధపురం వంతెన తదితర ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు నిర్మించాలని, పలు తీర్మానాలు చేశామన్నారు. ఈనెల 8 వ తేదీ నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, నగర ప్రజలంతా సిపిఎం ను ఆదరించాలని వీరబాబు ప్రకటనలో కోరారు.

# వెంకటాపురంలో కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**జి.కొండూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మండలంలోని వెంకటాపురం గ్రామం ఎస్సీ ఏరియా లో ఎంపీ నిధులు రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అనీ,ప్రాధాన్యత క్రమంలో నిధుల సౌలభ్యాన్ని బట్టి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గంలోఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు రూ.22.5 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు వెల్లడించారు.మైలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం సాధ్యమై నంత ఎక్కువగా నిధులు తీసుకురాను న్నట్లు వెల్లడించారు. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు, టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని ఎన్డీఏ కూటమి నేతల ను కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దా ర్ సిహెచ్. శ్రీనివారావు,మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ వుయ్యూరు నరసింహారావు,గ్రామ టీడీపీ నాయకులు కేసరి వెంకటేశ్వర రెడ్డి,ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తోట వెంకటనారాయణ పండిత్ కు వివేకానంద జీవిత సాఫల్య పురస్కారం



**పెడన,నవంబర్ 4 (వార్తాప్రభ) :** వాస్తునిధి జ్యోతిష్య రత్న తోట వెంకటనారాయణ పండిత్ కు వివేకానంద జీవిత సాఫల్య పుష్కారం లభించింది. పెడన మండలం పెనుమల్లి గ్రామానికి చెందిన వెంకటనారాయణ హైదరాబాద్ కేంద్రంగా తన వృత్తిని పలు రాష్ట్రాలలో కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడకు చెందిన ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతి సంస్థ వెంకటనారాయణ ప్రతిభను గుర్తించి సమాజాన్ని ప్రభావితం చేసిన వ్యక్తిగా ఈ పురస్కారాన్ని అందజేసింది. విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయం లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా పండిత్ ను గజమాల శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం వె-ఎమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జాతీయ చైర్మన్ యు వి రత్నం మాట్లాడుతూ వెంకట నారాయణ ప్రతిభ పాటవాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏ ఎస్పి డాక్టర్ మురళీకృష్ణ జనసేన నాయకురాలు తంబళ్లపల్లి రమాదేవి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.


# దాళ్వా కు సాగునీరు ఇవ్వవలసిన అవసరం వుంది - బూరగడ్డ వేదవ్యాస్



**పెడన,నవంబర్ 4 (వార్తాప్రభ) :** పెడన నియోజవర్గానికి రెండో పంటకు గాను నీరు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బూర గడ్డ వేదవ్యాస్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ధాల్వా లేకపోవడం వల్ల పొలాలు చౌడు బారాయని అని అన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా తీర ప్రాంతమైన బంటుమిల్లి కృత్తివెన్ను ప్రాంతాలకు దాళ్వా అవసరం తప్పనిసరిగా ఉందన్నారు. గతంలో తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు రిజర్వాయర్లలో నీరు తక్కువగా ఉన్నప్పటికీ దాల్వాను మంజూరు చేయించానని వ్యాస్ తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో అపరాలు పండే అవకాశం లేదని ఫలితంగా రైతులు రెండవ పంట నుంచి వచ్చే ఆదాయాన్ని కోల్పోతున్నారని బూరగడ్డ చెప్పారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కూడా ఈ విషయంలో చొరవ చూపాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. జిల్లా అధికారులు కూడా సముచిత నిర్ణయం తీసుకుని నియోజవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. ఎలాగూ తాగునీటి కోసం రెండు మూడు సార్లు నీటిని విడుదల చేయవలసిన అవసరం ఉందని తెలిపారు.

# టిడిపి ఎన్నారై డాల్లస్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు అత్మీయ అభినందన సభ

● పెద్ద ఎత్తున పాల్గొన్న ఎన్నారైలు





**గన్నవరం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి తరపున కూటమి అభ్యర్థిగా కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయాన్ని సాధించిన యార్లగడ్డ వెంకట్రావు మొదటిసారిగా ఆమెరికా పర్యటనకు వెళ్ళారు. అమెరికా వచ్చిన యార్లగడ్డ కు ఎన్నారై టిడిపి డాల్లాస్ ఆద్వర్యంలో టెక్సాస్ లో మీట్ అంట్ గ్రీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్య లో ఎన్ఆర్ఐ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్బంగా వేద పండితులు యార్లగడ్డకు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు .అనంతరం తెలుగు దేశ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత అన్న నంద మూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలతో ఘన వివాణు లు అర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ తన గెలుపు కోసం పత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందజేసిన ఎన్నారైలకు కృతజ్ఞతలు తెలిపారు . దివంగత ఎన్టీఆర్ తో తన కుటుంబ సభ్యులకు అత్మీయ సత్సంబదాలు ఉండేవన్నారు . విజ్ఞులైన గన్నవరం నియోజక వర్గ ప్రజలకు తనకు అందించిన అఖండ విజయానికి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .యువత ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు . గన్నవరం నియెజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘటించారు .

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● మైలవరం ఏ ఎం సి లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వసంత ● పత్తిని పాలిథిన్ సంచుల్లో కాకుండా జ్యుట్ సంచుల్లో తీసుకోవాలని విజ్ఞప్తి





**మైలవరం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పత్తి రైతులతో పంట దిగుబడులు, గిట్టుబాటు ధర, సీసీఐ నిబంధనల గురించి మాట్లాడారు. పత్తి పంటను సీసీఐ కోనుగోలు కేంద్రాల్లో నే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రైతులకు తెలియజేశారు.క్వింటా పత్తి కి ప్రభుత్వం రూ.7,521లు మద్దతు ధర ప్రకటించిందన్నారు. 8 శాతం తేమ ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. తేమ శాతం పెరిగితే మద్దతు ధర తగ్గుతుందన్నారు.9 శాతానికి రూ.7,445.79 లు, 10 శాతానికి రూ.7,370.58 లు, 11 శాతానికి రూ.7,295.37లు, 12 శాతానికి రూ.7,220.16లు చెల్లించడం జరుగు తుందని పేర్కొన్నారు.రైతులు పత్తిని పాలిథిన్ సంచుల్లో తీసుకురావద్దని, పత్తిని జ్యుట్ సంచుల్లో లేదా విడిగా మాత్రమే తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.పాలిథిన్ సంచుల్లో పత్తిని నింపి రవాణా చేయడం వల్ల, పాలిథిన్ పత్తిలో జిన్నింగ్ అయ్యి నాణ్యత తగ్గుతుందనీ,దీనివల్ల రైతులకు నష్టం జరుగుతుందన్నారు.కాబట్టి రైతులు పత్తి రవాణాకు పాలిథిన్ సంచులు వాడవద్దని కోరారు.అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల నష్ట పోకుండా చూడాలన్నారు.సీసీఐ బయ్యర్లు,స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు మండలానికి నూతన యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



**గిద్దలూరు, నవంబర్ 4 (వార్తాప్రభ) :** గిద్దలూరు మండలంలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంలో శనివారం రాత్రి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ రెడ్డి హాజరై నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఈ. రమణారెడ్డి, అధ్యక్షులుగా డాక్టర్ మొగ్రి. పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈ. వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వి. సుబ్బరాయుడు, సహాధ్యక్షులుగా సయ్యద్ ఖాదర్, సహాధ్యక్షురాలుగా బి. అనురాధ తదితరులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు మెగ్రి. పిచ్చయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి, సంఘం అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులం కృషి చేస్తామని తెలియజేశారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎంఈవో- 1ల సమస్యలు పరిష్కరించాలి

● ఎంఈవో -1 అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం విజ్ఞప్తి



**విజయవాడ, నవంబర్ 4 (వార్తాప్రభ) :** మండల విద్యా శాఖాధికారి -1 ల సమస్యలు పరిష్కరించాలని ఎంఈవో-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కా రవి నాయక్ లు ఒక ప్రకటన లో తెలిపారు. సోమవారం ఎంఈఓ - 1 అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ-1లు వృత్తి పరంగా ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం మాట్లాడుతూ ఎంఈఓల జాబ్ చార్ట్ ఉత్తర్వులు సంఖ్య 89 ప్రకారం కాకుండా, ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా అన్ని పనులు ఎంఈవో-1 లు చెయ్యాలని చాలా జిల్లాల్లో డీఈవో లు ఆదేశాలు ఇస్తుండటం వల్ల ఎంఈవో 1 లు పని ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ చార్ట్ ఖచ్చితంగా అమలు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఎంఈవో 1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ అధికారం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఎంఈవో 1 ల బదిలీలపై తమ సంఘం ప్రతిపాదించే సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, ఎంఈవో 1ల బదిలీల పై ఇతర సంఘాల జోక్యం ఖండిస్తున్నామన్నారు. తమ సంఘం వినతి మేరకు విద్యాశాఖ మంత్రి చొరవ తీసుకుని ఎం ఆర్ సి గ్రాంట్స్ విడుదల చేయడం పట్ల కార్యవర్గం హర్షం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో పలు తీర్మానాలు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# దాళ్వా కు నీరు ఇవ్వాలని ఎమ్మెల్యే కేపీ కి వినతిపత్రం అందించిన జింజేరు రైతులు



**పెడన,నవంబర్ 4 (వార్తాప్రభ) :** రెండో పంట దాల్వాకు నీరు ఇవ్వాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కి జింజేరు గౌడపాలెం రైతులు వినతి పత్రం అందజేశారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు మట్టా వెంకటేశ్వరరావు నాయకత్వంలో పలువురు రైతులు సోమవారం నాడు బంటుమిల్లి మండలం నాగేశ్వరరావు పేటలోని శాసనసభ్యుని నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రెండో పంట లేకపోవడం వల్ల పొలాలు చౌడు భారాయని అపరాల వల్ల కూడా తమకు ఉపయోగం లేదని ఎమ్మెల్యేకి వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాగునీరు రెండవ పట్టకు అందించవలసినదేనని మీరు టీడీపీ పరంగా కూడా గట్టిగా చెప్పారు. శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని తగు న్యాయం చేస్తామని తెలిపారు. కేపీని కలసిన వారిలో టిడిపి నాయకులు రాజులపాటి సత్యనారాయణ వేముల వెంకట ప్రసాద్ కట్టా మధు కట్టా మురళి మోతుకూరి గోపాలస్వామి పరసా శ్రీరామమూర్తి రాజులపాటి చిన్న నాంచారయ్య తదితరులు ఉన్నారు

# కుల గణన లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకే కాదు ఓ.బి.సి. కులాలకు కూడా గణన జరగాలి

● రాష్ట్ర కులగణన చైర్మన్ కు కమిషనర్ కి సీనియర్ అడ్వకేట్ చెలకాని వెంకట్ యాదవ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, నవంబర్ 4 (వార్తాప్రభ) :** ఈ నెల 6 నుండి జరుగుతున్న కులగణన లొ ఓ.సీ. ల ఆర్థిక విశ్లేషణను మినహాయించి, సంపూర్ణ కులజనగణనను అసంపూర్ణ కులజనగణనగా మార్చవద్దు అని, అన్ని,కులాల. కులజనగణనగా జరుపాలని యాదవ విద్యావంతుల ఐక్యవేదిక అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, తెలంగాణరాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణనను బీ.సీ. ల వరకే పరిమితం చేయకుండా అన్ని కులాల సంపూర్ణ, సమగ్ర కుల జనగణలాగా నిర్వహించాలని, నవంబర్ 6 నుండి నిర్వహించే కుల జనగణన లో ఉద్దేశపూర్వకంగానే ఓ.సి. కులాల ఆర్థిక సమాచారాన్ని పూర్తిగా తొక్కి పట్టడం సమంజసం కాదని, వారి సంపూర్ణ సమాచారాన్ని కూడా రాబట్టడం వల్లనే సర్వే ఉపయోగంగా వుంటుందనీ చలకని పేర్కొన్నారు..కావున సంపూర్ణ కులగణన చేయాలని చలకాని వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు. కుల జనగణనను ప్రభుత్వం కేవలం బీ.సీ కుల జనగణనగా లాగా మార్చవద్దని, ఒకవైపు బీ.సీ. ప్రజల ప్రయోజనం కోసం సాగే సర్వేగా ఉన్న కులజనగణనను అన్ని కులాల సంపూర్ణమైన, సమగ్రమైన సర్వేగా మార్చాలని వారు కోరారు. "ఉద్దేశపూర్వకంగానే అగ్రకుల, అగ్రవర్ణాలకు సంబంధించిన ఆర్థిక సర్వేను మినహాయించారని, కేవలం పైకులాల యొక్క కులాలు మరియు ఉపకులాలకు సంబంధించిన సమాచారం వరకే పరిమితం చేసి, ఆర్థిక సమాచారాన్ని అనగా ఓ.సి. ల యొక్క భూములు, వారి యొక్క ఆస్తులు, వారి యొక్క ఉద్యోగ వివరాలన్నీ లేకుండా చేశారని" వారు అన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలు ఉప కులాలకు సంబంధించిన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమాచారాన్ని అంతటిని సేకరిస్తూ... మరొకవైపు ఓ.సి. కులాలకు సంబంధించిన సమగ్ర సర్వేను కూడా పొందుపరచాలని, పొందుపరిచేందు కోసం నవంబర్ 6 వ తేదీ నుండి ప్రారంభమవుతున్న కులజనగణనలో ప్రశ్నావళిని కూడా సరిదిద్ది ఓ.సి. ప్రజల ఆర్థిక సమాచారాన్ని సేకరించి, సమగ్ర సర్వేను నిర్వహించాలని, ఓ.సి. కులాలకు సంబంధించిన ఆర్థిక సర్వే లేకుండా అది సంపూర్ణ సర్వే కాదని వెనువెంటనే ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనిడిమాండ్ చేస్తున్నాం

# దినసరి కూలీల పిల్లలకు నూతన వస్త్రాలు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శివారు నూజివీడు రోడ్ లో రైల్వే బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో జీవిస్తున్న దినసరి కూలీల పిల్లలకు కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పరుచూరి వైష్ణవి 16 వ వర్ధంతి సందర్భంగా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలుచూరి రామకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దినసరి కూలీలకు, యాచకులకు ప్రతి మంగళవారం భోజనం అందచేస్తున్నామని, గత రెండు నెలల నుండి నిత్యవసర వస్తువులు కూరగాయలు పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పొట్లూరి సత్య ఫణీంద్ర కుమార్ ,పరుచూరి సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఆర్ట్ ఫెస్ట్ లో సత్కారం అందుకున్న కళా దర్శకుడు రత్నాకర్



**గుంటూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** జాతీయ చిత్రకళా ఉత్సవం 2024 ప్రాచీన భారత్ పేరుతో ఒంగోలు అంబేద్కర్ భవనం లో ఆదివారం చిత్రకళా ఉత్సవం ప్రాచీన భారత్ జాతీయ చిత్ర కళా ప్రదర్శన, పోటీలు జరిగాయి. కార్యక్రమాన్ని కళా యజ్ఞ, నెస్ట్ మేకర్స్, సృష్టి ఆర్ట్ అకాడమి ల ఆధ్వర్యం లో నిర్వహించారు. కార్యక్రమం లో చిత్రకళా రంగం.లో సేవలందిస్తున్న ప్రముఖులను అతిధులుగా ఆహ్వానించి సత్కరించారు.తెనాలి పట్టణానికి చెందిన వరల్డ్ రికార్డు హోల్డర్, సినీ ఆర్ట్ డైరెక్టర్ కనపర్తి రత్నాకర్ ను ఆయా సంస్థల నిర్వాహకులు వై. శేష బ్రహ్మం, కె. భూపాల్ రెడ్డి,తిమ్మిరి రవీంద్ర లు ఘనం గా సత్కరించారు. కార్యక్రమం లో పలువురు చిత్రకారులు పాల్గొన్నారు.

# హజ్రత్ జిందా షా మదర్ దర్గా కమిటీ సమావేశం

## హాజరైన కేయం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 4 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీలో, హజరత్ జిందా షా మాదర్ దర్గా వద్ద నిర్వహించబోయే ఉర్సు ఉత్సవాలకు , హెచ్ఎంటి జిందాషా కమిటీ వారు ఏర్పాటుచేసిన సమావేశానికి, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హజరత్ జిందాషా మాధర్ దర్గా సలహాదారులు, కె.యం.ప్రతాప్ హాజరయ్యారు, ఈ సందర్భంగా కమిటీ వారికి పలు సలహాలు, సూచనలను చేసి, కమిటీ వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హజరత్ జిందాషా మాదర్ కమిటీ అధ్యక్షులు ఖాదర్,దర్గా ముత్వల్లి ఎస్ కె.బాబుమియా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, మాజీ వార్డ్ మెంబర్ పాష,ఎండి.నిజాం, ఎండి.షాకీర్, వాజీద్, ముంతాజ్,సయ్యద్ ఫిరోజ్, జావీద్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నేత పి.వి రావును పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి,నవంబర్4 వార్తాప్రభ:**కె పి హెచ్ బీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పివీ రావు సతీమణి పార్వతి ఆదివారం రాత్రి స్వర్గస్తులైనవారు.వారి కుటుంబాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మాజీ కార్పొరేటర్ పగు డలా బాబురావు , కూకట్ పల్లి నియోజకవర్గం, కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరా, రాజేష్ రాయ్, పాతూరి గోపి తిరుపతి రావు రంగమోహన్, నాగేశ్వరావు తదితరులు వెళ్లి పరామర్శించారు.ల

# రహదారులలో గుంతలు పుడ్చడానికి రూ.1.82 కోట్లు మంజూరు-ఎమ్మెల్యే

## యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి రహదారులకు ఆదేశం



**మైలవరం :నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని,గుంతలు పుడ్చడానికి మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.1.82 కోట్లు మంజూరై నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు.మండలంలో ని కీర్తిరాయునిగూడెం గ్రామంలో 'గుంత లు లేని రోడ్ల సాధనగా ప్రభుత్వం ముందడుగు' కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బి రహదారుల మరమ్మత్తుల పనులను శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో 80 కిలోమీటర్ల పొడవునా రహదారులలో గుంతలు పుడ్చడానికి రూ. 1.82 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.వెంటనే పనులు ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.రోడ్ల మరమ్మతుల కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.861 కోట్లు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వ్యవస్థలో వస్తున్న మార్పులు భారతీయ సమాజానికి చేటు - పలువురు వక్తలు



**జగ్గయ్యపేట నవంబర్ 4 (వార్తప్రభ)**భారతదేశ వివాహ వ్యవస్థలో ఇటీవల దశాబ్దాలుగా వస్తున్న మార్పులు భవిష్యత్ తరాల ను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పీక్షణ పద్ధతిలో (జూమ్ లో) నిర్వహించిన సమావేశంలో డాక్టర్ ఎల్ వి. రావు సైకాలజిస్ట్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిం చారు.ప్రపంచీకరణ నేపథ్యంలో హిందూ వివాహ వ్యవస్థ పెను మార్పులకు గురవుతుందని, ఆధునికత పేరుతో సామాజిక విలువలకు, సాంప్రదాయ పద్ధతులకు దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ, పురుషుల వివాహ సగటు వయసు పెరిగిందని, విడాకులు నానాటికి పెరుగుతు కుటుంబ విలువలకు ముప్పుగా పరిగణించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోకడ పిల్లల శ్రేయస్సు ను ప్రభావితం చేయవచ్చునని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలు అణు కుటుంబాలుగా రూపాంతరం చెందుతున్నాయని వృద్ధుల సంరక్షణ పై ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు. సానుకూల మార్పులను ఆహ్వానిస్తూ ఎప్పటికప్పుడు ప్రతికూలతలను సమీక్షించి నిలవరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు పాల్గొని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు

# అంతరాయం లేని విద్యుత్ అందించాలి

**విద్యుత్ సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**ప్రభుత్వ విఫ్ డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రు నాయక్**



**దంతాలపల్లి నవంబర్04 (వార్తా ప్రభ )**మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విద్యుత్ అధికారుల సమావేశం దంతాలపల్లి ఏ ఈ మంగళ పెల్లి ప్రవీణ్ అధ్యక్షతన జరగగా, డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, గ్రామ గ్రామాన ఉన్నటువంటి విద్యుత్తు సమస్యల పరిష్కారానికి అన్ని గ్రామాల సమస్యలను వినతులను తీసుకోవడం జరిగిందని అన్నారు గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ మరియు విద్యుత్ ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు ముఖ్యంగా రైతులు ప్రజలు ఇబ్బంది పడకుండా కృషి చేస్తానని అన్నారు విద్యుత్ శాఖ సిబ్బంది చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాలు పొలం బాట విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి, గృహజ్యోతి పలు అంశాల పైన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు ప్రజలు ఇబ్బంది పడకుండా కృషి చేస్తానని అన్నారు, ఎవరు ఆందోళన చెందవద్దని విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తానామని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డి ఈ మధుసూదన్,ఎస్సీ నరేష్ ఏ ఈ మంగళపల్లి ప్రవీణ్, విద్యుత్ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు తిరుపతి రెడ్డి,ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయం ప్రారంభోత్సవం.

**- ఉచిత మెగా వైద్య శిబిరం 400 మందికి వైద్య సేవలు.**



**రెడ్డిగూడెంనవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి):**ప్రముఖ జర్నలిస్ట్ మదర్ సర్వీసెస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండల కేంద్రంలో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కార్యాలయాన్ని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మైలవరం నియోజవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలుఅందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని, అనాధలకు అభాగ్యులకు సేవ చేయడం గొప్ప అత్యంత అభినందనీయమని ఆయన ప్రశంసించారు. నిరాశ్రయులకు, పేదవారికి, అన్నదానం, వస్త్ర దానం, ఉచిత వైద్య శిబిరాలు ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాలు మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న మాటను నిజం చేస్తు చూపిస్తున్న విరి సేవలు మరువలేనివి అన్నారు.నిరంతరము సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమవంతు సహకారం మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కి ఎల్లప్పుడూ ఉంటుందని మంచి కార్యక్రమాలకి తోడుగా ఉంటామని అన్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ నిరుపేదలకు ,నిరాశ్రయులకు సేవ చేయటం అదృష్టం అని తమ సేవా సంస్థ నిర్వహించే సేవ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రసిద్ధి చెందిన నిమ్రా హాస్పటల్ సీఈవో డాక్టర్ కాకర్ల విశ్వ చరణ్ ఆధ్వర్యంలో 400 మందికి ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి గుండె ,కిడ్నీ ,షుగరు, బిపి, టుడి ఏకో, జనరల్ సర్జరీ,జనరల్ మెడిసిన్ దీర్ఘకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగులమూడి రవీందర్ రెడ్డి, జనసేన పార్టీ రెడ్డిగూడెం మండల అధ్యక్షుడు చాపలమడుగు కాంతారావు, సారిక కన్సల్టెన్సీ డైరెక్టర్ సిహెచ్ నాగేశ్వరావు, జనసేన మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ బొడ్డపాటి దాస్, నిమ్రా హాస్పటల్ వైద్య నిపుణులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలని వినతిపత్రం





**జగ్గయ్యపేట నవంబర్ 4 (వార్తా ప్రభ)** పట్టణం, నియోజకవర్గం లోని వరద బాధితులను ఆదుకొని, ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం చేరేలా చేయాలని శాసనసభ్యుల కార్యాలయంలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి, మండల తాసిల్దార్ కార్యాలయంలోనూ ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ నియోజకవర్గ కార్యదర్శి గడ్డం రాంబాబు యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల జగ్గయ్యపేట పట్టణంలోని కొన్ని కాలనీలు నీట మునిగి, ఫ్రిజ్లు, మోటార్లు, వాహనాలు, పలు ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైపోయి, ప్రతి కుటుంబంలోనూ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని, మున్నేరు మరియు చెరువుల వరద ప్రవాహ కారణంగా వత్సవాయి, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండలాల్లోని అనేక వందల ఎకరాల పంట పొలాలలో ఇసుక మేట వేసి పంట పండించుకోవడానికి నిరుపయోగంగా అయ్యాయని, నియోజకవర్గంలోని కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వరద నష్టం నియోజకవర్గ ప్రజలకు అందలేదని, జగ్గయ్యపేట పట్టణ మరియు నియోజకవర్గ వరద బాధితులకు వరద నష్టం కింద పరిహారం అందించాలని, వరద నష్టం నివేదికలు తయారు చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతున్నారని అన్నారు. ఈ వినతి పాత్రం పై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

**సమస్యలు తీర్చాలని ఆర్టీసీ కాలనీవాసుల వినతి** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నివాసముండే స్థానికులు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు కాలనీలోని సమస్యలు తీర్చాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతంలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని, మంచినీరు పైపులైన్లు వేయాలని, విద్యుత్ సమస్యను తీర్చాలని వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తానని తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లకు ఓటు నమోదు చేసుకోండి

**-ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట నవంబర్ 4 (వార్తప్రభ)**పట్టణం మెప్మా ఆఫీసు నందు ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు హక్కు ఎలా నమోదు చేయించాలి అనే దానిపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ.కృష్ణ -గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు గడువు ఈనెల (నవంబర్) 6 వ తేదీ వరకు మాత్రమేనని అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం 18 పూర్తి చేయడంతో పాటు డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ పై గజిటెడ్ అధికారితో సంతకం చేయించి జతపరచాలన్నారు. అలాగే ఆధార్, ఓటర్ కార్డు జిరాక్స్ కాపీలను కూడా జత చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, జిల్లా సమైక్య సెక్రటరీ షేక్ నజీమున్, తెలుగుదేశం పార్టీ నాయకులు గెల్లా వైకుంతేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదులు 22**




**జగిత్యాల, నవంబర్ 04 (వార్తాప్రభ ప్రతినిధి)** ::ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# ప్రజలకు మౌలిక సదుపాయాల ఏర్పాటే లక్ష్యం

**● కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 4 (వార్తాప్రభ)** : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు సోమవారం కార్యాలయంలో ఆయనని మర్యాదపూర్వకంగా కలిసారు. తమ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం దుండిగల్ గ్రామ డబల్ బెడ్రూం నివాసులు వారి కాలనీలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 4 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన రూబీనా బేగం కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీ.ఎం.ఆర్.ఎఫ్) ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్,చింత కింది రవీందర్ గౌడ్,ప్రసాద్,కాశినాథ్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్,రాజు యాదవ్, శశాంక్,పవన్,శ్రావణి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కుల బాంధవులకు నందకిషోర్ వినతి



**హైదరాబాద్, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** ఈ నెల 6 నవంబర్ 2024 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి యాదవ్ ఫారం 7వ (కులం) కాలంలో యాదవ్ అని తప్పకుండా రాయాలనీ యాదవ భవన్ చైర్మన్, నగర యాదవ సంఘం ప్రముఖ నాయకులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన సమగ్ర సర్వేలో యాదవ్ బదులుగా గొల్ల అని కొందరు రాయించడం మూలంగా రాష్ట్రంలో మన జనాభా తక్కువ అని తేలిందన్నారు. కావున కుల బాంధవులందరూ తప్పనిసరిగా కులం కాలంలో యాదవ్ అని మాత్రమే రాయండి ఒక ప్రకటలో నందకిషోర్ యాదవ్ పేర్కొన్నారు

# హైకోర్టు జడ్జి కుటుంబ సభ్యులను పరామర్శించిన. -బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**అదిలాబాద్నవంబర్ 04 (వార్తాప్రభ (ప్రతినిధి)** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచడి శ్రీహరి రావు మామయ్య,హైకోర్టు జడ్జి కుచాడి శ్రీదేవి తండ్రి జువ్వడి సూర్య రావు ఇటీవల అనారోగ్యంతో మృతి మృతిచెందడంతో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క తో కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారిని పరామర్శించడం జరిగింది.ఈ మేరకు కరీంనగర్ జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# ఎడిటోరియల్

## ఐ డోంట్ కేర్ అంటూ ఓపెన్ అయిపోయిన పవన్ !

జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దాదాపుగా అయిదు నెలల పాటు మౌనంగా ఉన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన తనకు ఇచ్చిన శాఖలను చూసుకుంటూ రివ్యూ చేస్తూ గడిపారు. ఒక విధంగా చూస్తే కనుక కూటమి ప్రభుత్వంలో పవన్ పరిమితమైన పాత్ర అన్న చర్చ కూడా వచ్చింది. దూకుడుగా ఉండే పవన్ ఇంత సైలెంట్ ఏంటి అని జనసేనలోనే చర్చ వచ్చింది. ఇదిలా ఉంటే ఏపీలో గత అయిదు నెలలుగా అనేక అంశాలు జరిగాయి. మహిళల మీద అఘాయిత్యాలు అందులో మొదటి ప్లేస్ లో ఉంటే ఇసుక దందాలు మద్యం విషయంలో కూడా అధికార హవా అన్నీ కూడా చర్చనీయాంశం అవుతున్నాయి. ఈ నేపధ్యంలో పవన్ ఏమి చేస్తున్నారు అని వైసీపీ సహా అందరూ అంటున్న నేపధ్యం ఉంది. నిజానికి ఇసుక మద్యం విషయంలో ముఖ్యమంత్రి హోదాలో పలు మార్లు చంద్రబాబు హెచ్చరిస్తున్నారు కానీ జరగాల్సినవి అలాగే జరుగుతున్నాయి. ఇక మహిళల మీద వరసబెట్టి కొనసాగుతున్న అఘాయిత్యాలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిపెట్టాయి. ఈ పరిణామాల క్రమంలో ఉప ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వంలో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న పవన్ కళ్యాణ్ ఓపెన్ అయిపోయారు. ఎంతలా అంటే పదవి ఉన్నా లేకుండా ఐ డోంట్ కేర్ అన్నంతగా. ఆయన పిఠాపురం పర్యటనలో భాగంగా పోలీసుల మీద ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అవి కాస్తా డీజీపీ ఐజీలను దాటి హోం మంత్రి అనితకే గురి పెట్టాయి. నిజానికి ఇప్పటికే వైసీపీ నేతలు అనితను ఫెయిల్యూర్ హోం మంత్రి అని అంటూంటే పవన్ కూడా ఇండైరెక్ట్ గానే ఆమెను అలా ఫిక్స్ చేశారా అన్న చర్చ సాగుతోంది. నేనే హోం మంత్రిని అయితే పరిస్థితి వేరుగా ఉంటుంది అని పవన్ అనడం అంటే ప్రస్తుత హోం మంత్రి ఫెయిల్ అయినట్లే అని చెప్పినట్లేనా అన్న చర్చ సాగుతోంది. ఇంకో వైపు చూస్తే హోం మంత్రి సమీక్ష చేయాలని ఆయన కోరడమూ చర్చకు తావిస్తోంది. ఆమె సహచర మంత్రి. ఆమె శాఖలో సరిగ్గా పరిస్థితులు లేవు అని ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ చెప్పవచ్చునని అయితే ఆయన బాహాటంగా ఎందుకు చెప్పారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఏ విషయం అయినా చర్చించే స్వేచ్ఛ అయితే పవన్ కి ఉంది. అదే సమయంలో మంత్రి వర్గ సమావేశాల్లోనూ ఈ విషయాలు ఎత్తవచ్చు. ఈ నెల 6న మంత్రివర్గ సమావేశం కూడా ఉంది. సరిగ్గా దానికి రెండు రోజుల ముందు పవన్ తన కేబినెట్ కొలీగ్ మీద చేసిన కామెంట్స్ మాత్రం టీడీపీని ఇరకాటంలో నెట్టాయని అంటున్నారు. పవన్ మనసులో ఏదైనా ఉండవచ్చు కానీ చెప్పాల్సిన వేదిక అయితే అది కాదు అని టీడీపీలో ఒక డిస్కషన్ జరుగుతోందని అంటున్నారు.

## ఫాదర్ ఎలీషా కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



**ఇబ్రహీంపట్నం నవంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**–విజయవాడకు తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ ఎలీషా కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు తో గౌరవించింది. కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరుగుచున్న సేవా కార్యక్రమాలను గుర్తించి గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ ఎలీషా కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు కళా రత్నాల నేషనల్ చైర్మన్ యు వి రత్నం మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో, గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా ఎంతో మందికి జరిగిన సేవా కార్యక్రమాలను గుర్తించి అలాగే ఇటీవల వచ్చిన వరద ప్రాంతాలలో వరద బాధితులకు చేసిన సహాయమును గుర్తించి ఈ అవార్డు ఎంపిక చేయటం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న ఎన్నో సామాజిక కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా డాక్టర్ ఎలీషాకు జ్ఞాపికను, ప్రశంసా పత్రమును అందజేసి, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నందిగామ ఇన్చార్జ్ రమాదేవి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, జాషువా ఫౌండేషన్ చైర్మన్ యోహాను, కళా రంగ ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 45 వ డివిజన్ సితార పరిధిలోని ఆటో డ్రైవర్ చిలకపల్లి వెంకట్రావు 58 ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య , కొడుకు ఉన్నారు. నిరుపేదలైన వెంకట్రావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 45వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి ఎమ్మెల్యే సుజనాను కోరగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. మృతుని భార్య మంగకు ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే సుజనాకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగన్ పాలన లో రాష్ట్రం తిరోగమనం... సీఎం చంద్రబాబు పాలనలో పురోగమనం

● **విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వెస్ట్ లో వైసిపి కి మరో షాక్ తగిలింది. వైసిపి నాయకుడు మాదాల తిరుపతిరావు యాదవ్ తెదేపా తీర్థం పుచ్చుకొన్నారు. ఆయనకు భారీ కార్యకర్తలు మధ్యపార్టీ కండువా కప్పిన ఎంపి కేశినేని శివనాథ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్ పి చిన్ని మాట్లాడుతూ.....జగన్ పాలన లో రాష్ట్రం తిరోగమనం పాలైంది...సొంత పార్టీ నేతలనే వైసిపి పెద్దలు ఇబ్బందులకు గురి చేశారు. ఆ విషయం గ్రహించిన వైసిపి నాయకులు ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి టిడిపి పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం 43 వ డివిజన్ లో వైసిపి నాయకుడు మాదాల తిరుపతి రావు యాదవ్ టిడిపి తీర్థం పుచ్చుకోవడం పండుగలా జరిగింది. ఆయన ఆధ్వర్యంలో మద్దతుదారులు బారీ సంఖ్యలో టిడిపిలో చేరారు. ఎంపి కేశినేని శివనాథ్, మాదాల తిరుపతి రావు యాదవ్ కి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించగా అభిమానులు హర్షధ్వానాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టిడిపి బలమైన శక్తిగా తయారైందన్నారు. టిడిపికి కార్యకర్తలే బలమంటూ కార్యకర్తలను ఉత్సహపర్చారు. సీనియర్ నాయకులతో మమేకమై అందరూ కలసి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్ బేగ్ మాట్లాడుతూ విజన్ వున్న నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. టిడిపి పార్టీ లో కి వైసిపి నాయకులు చంద్రబాబు పై నమ్మకం తో. జాయిన్ అవుతున్నట్లు తెలిపారు. మాదాల తిరుపతయ్య మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలను వాడుకుని వదిలేస్తుందన్నారు. బిసి నేతగా ఆ పార్టీలోకి ఎన్నో అవమానాలు పడినట్లు తెలిపారు. తనతో సహా వైసిపి వీడి వంద మంది కార్యకర్తలు టిడిపిలో చేరినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ మోరబోయిన రాంబాబు, టిడిపి నాయకులు కొనికి కొండ, ప్రసన్నలక్ష్మీ, ఖాలేషా, కొండయ్య, పూజల శ్రీనివాస్ లతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అధ్వానంగా ఉన్న నగరంలో ని రోడ్లు బాగుచేయండి

● **మేయర్ ప్రాతినిధ్యం వహించే డివిజనులో అస్తవ్యస్తంగా రహదారులు** ● **నవంబరులోనే నీటి ఎద్దడి సిగ్గుచేటు** ● **పన్నులు వసూలపై చూపే శ్రద్ధ... మౌలిక సదుపాయాలపై పెట్టండి** ● **సర్కిల్-1 ఎదుట సీపీఐ ధర్నాలో జి.కోటేశ్వరరావు**





**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో నగర పాలకులు, అధికారులు పన్నులు వసూలుపై చూపే శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టడం లేదని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. స్థానిక పాతబస్తి చిట్టినగర్ పరిధిలోని టేనర్ పేట ప్రాంతంలో 46, 47 డివిజన్లను అనుసంధానం చేసే ప్రధాన రహదారి పునఃనిర్మాణం పనులు పూర్తి చేయాలని, తాగునీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సర్కిల్-1 కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కిందట తాగునీటి పైపు లైన్ల ఏర్పాటు కోసం టేనర్ పేట అడ్డ రోడ్ తవ్వ వదిలేశారని చెప్పారు. రెండు డివిజన్లను అనుసంధానం చేసే ఈ రహదారి అధ్వాన్నంగా ఉండటంతో తరచూ వాహనచోదకులు ప్రమాదాల బారినపడుతున్నారని చెప్పారు. గతంలో తాము ఆందోళనలు చేయడంతో ఎన్నికల ముందు "మమ.". అనిపించారని అగ్రహ వ్యక్తం చేశారు. బుడమేరు వరద వల్ల ఆ మట్టి కొట్టుకుపోయి గోతులు ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా ఈ రోడ్డు మారిందని చెప్పారు. స్వయంగా మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజనులోనే రోడ్లు ఇలా ఉండటం దురదృష్టకరమని అన్నారు. తక్షణమే రహదారి మరమ్మత్తులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నవంబరులో నీటి ఎద్దడి సిగ్గు చేటనిసాధారణంగా వేసవికాలంలో తాగునీటి ఎద్దడి వస్తుందని... కానీ విజయవాడ నగరంలో కృష్ణానదికి, హెడ్ వాటర్ వర్క్స్ కు కూతవేటు దూరంలో ఉన్న టేనర్ పేట నుంచి భీమనవారిపేట వరకు ఉన్న ప్రాంతాల్లో నవంబరులోనే తాగునీటి ఎద్దడి రావడం సిగ్గు చేటని జి.కోటేశ్వరరావు విమర్శించారు. ఈ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. తక్షణమే కార్పొరేషన్ అధికారులు స్పందించి తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని అనంతరం సర్కిల్ -1 కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, కొట్టు రమణారావు, సిపిఐ మాజీ కార్పొరేటర్ డి.వి.రమణబాబు, సీనియర్ పార్టీ నాయకులు ఆర్. యాకోబు, 46 డివిజన్ కార్యదర్శి కె. శివయ్య, 48 డివిజన్ కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు స్థానిక పార్టీ నాయకులు ఎస్.కె నజీర్, ఆర్ యాకోబు, ఎస్ కే అమీర్, ఎస్ కే అల్లాబక్షు, ఎస్కే. బోడే మస్తాన్, పేరం వెంకటేశ్వరరావు, పి. సోమేశ్వరరావు, ఏ. వెంకటేశ్వరరావు, ఎన్ .సూరిబాబు, ఆర్ అనసూయ, మహిళా సమైక్య నాయకులు చింతాడ పార్వతి, దుర్గాసి రమణమ్మ, ఆర్ అనసూయ, రత్న శేఖర్, శ్రీను, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతుంది

● **విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)** ● **ఐ.టి.టి ల్యాబ్స్ ప్రారంభించిన ఎమ్ పి కేశినేని శివనాథ్( చిన్ని)**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యదక్షత తో రాబోయే ఐదేళ్ల కాలంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించనుంది. అమరావతి రాజధాని ప్రాంతంలోనే కాదు రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటో మొబైల్ ఇండస్ట్రీ నుంచి టూరిజం వరకు అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. భవిష్యత్తులో చార్టెడ్ ఎకౌంటెట్స్ అవసరం చాలా వుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గవర్నర్ పేట లోని ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచ్ నందు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్ (ఐ.టి.టి ల్యాబ్స్) కంప్యూటర్ ల్యాబ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ ఐ.టి.టి ల్యాబ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ట్యాక్స్ పేయర్స్ తో ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించే విధంగా బాధ్యత తీసుకున్న చార్టెడ్ ఎకౌంటెట్స్ సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన ఈ సంస్థలోని సభ్యులు కూడా త్వరలో తిరిగి వచ్చే పరిస్థితులు రానున్నాయన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద పరిశ్రమలు ముందుకు రానున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో చార్టెడ్ ఎకౌంటెట్స్ కి మంచి డిమాండ్ వుండనుందన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన ఒక కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ నినాదం లక్ష్యంగా చేసుకుని ఎన్టీఆర్ జిల్లాలో ఏడాది పదివేల ఎమ్.ఎస్.ఎమ్. ఈ లకు ప్రోత్సాహం అందిచాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఎంటర్ ప్రెన్యూర్ కావాలనుకునే వారిలో చాలా మంది నిరక్షర్యాసులు వారికి ఆన్ లైన్ లో అప్లికేషన్ పూర్తి చేయటం రాదు. అలాంటి వారికి



వాలంటరీగా సర్వీస్ చేసేందుకు ఈ సంస్థ సహకారం కావాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కువ మంది ప్రజలను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తయారు చేసే విషయంలో అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్. బేగ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్, ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచ్ చైర్మన్ సిఎ ఎన్.నెట్టా రవికిషోర్, వైస్ ఛైర్మన్ సిఎ కె.నారాయణ, మాజీ ఛైర్మన్ అక్కయ్య నాయుడు, మాజీ ఛైర్మన్ సిఎ వి.నరేంద్రబాబు, మాజీ చైర్మన్ సిఎ జి.శ్రీనివాసరావు, మాజీ ఛైర్మన్ సిఎ కె.పూర్ణ చంద్రరావు, సెక్రటరీ సిఎ యు.జయంత్, ఎస్.ఐ.సి.ఎ .ఎస్.ఎ చైర్మన్ సిఎ వి.పవన్ కుమార్, సిఎ పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

# మూలపాడులో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్తని సన్మానించిన ఎమ్మెల్యే వసంత**



**ఇబ్రహీంపట్నం నవంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):**–మండల మూలపాడు గ్రామంలో సోమవారం నాడు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు గోరజాల సాంబశివరావు (చిన్ని) లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా చిన్నిని ఘనంగా శాలువాతో సత్కరించారు. మొదటిరోజు 200 మంది కార్యకర్తలు సభ్యత్వ నమోదుని స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, గరికపాటి శ్రీనివాసరావు, గంజి నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకి నాగరాజు, జంపాల సీతారామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు క రామినేని రాజశేఖర్, జెడ్పిటి మహాలక్ష్మి, గంజి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన కల్పించాలి

**ఎంపి కేశినేని శివనాథ్ కి వినతి పత్రం అందించిన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచదార్ల దుర్గాంబ ఎమ్ పి చిన్ని కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ ఎంపి కేశినేని శివనాథ్ ను తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి తో కలిసి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పై కూటమి పార్లమెంటు సభ్యులందరూ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. వారి అభ్యర్థన పై ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్. కోటేశ్వరరావు, ఝాన్సీ లక్ష్మీ, విజయవాడ నగర అధ్యక్షురాలు వోర్స్ భారతి, నీలాద్రి భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

# మోతాదుకు మించి మద్య పానం ధన,ప్రాణ నష్టమే

**కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ కొండలరావు మందు బాబులకు హితబోధ**





**విజయవాడ పశ్చిమ నవం బర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మోతాదుకు మించి మద్యం సేవించి మోటర్ వాహనాలు నడపడం వల్ల ధన,ప్రాణనష్టం జరుగుతుందని కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ కొండలరావు ఆదివారం రాత్రి మందు బాబులకు హితబోధ చేశారు. చిట్టినగర్ సెంటర్ లో "డ్రంక్ అండ్ డ్రైవ్ " కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట ఎస్ ఐ హరి ప్రసాద్ వాహనాల చోదకులను నిలువరించి బ్రీతింగ్ ఎనలైజర్ ద్వారా మోతాదు మించి మద్యం సేవించి వాహనాలు నదువుతున్న వారికి కేసులు రాశారు. కొత్తపేట సి ఐ తనదైన శైలిలో వాహనాల యజమానులకు అవగాహన హితవచనాలు పలికారు. మోతాదుకి మించి మద్యం సేవించి వాహనాలు నడిపితే ఆ మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, తద్వారా ఎదుటివారికి, లేదా వాహన చోదకులకు తీవ్ర గాయాలతో ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. లేదా ఇలాంటి చెకింగు సందర్భంగా తాము కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిస్తే వేలాది రూపాయలు జరిమానా రూపంలో నష్టం జరుగుతుందన్నారు. అంతే గాకుండా జైలు శిక్ష కుడా పడుతుందన్నారు. ఇన్నిరకాలుగా నష్టం వాటిల్లే మద్యపానం మానుకొండని హితబోధ చేశారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం



**జగ్గయ్యపేట నవంబర్ 4 (వార్తా ప్రభ)** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నవంబర్ ఆరో తారీకు నుండి 1 జనవరి 2025 వరకు దీక్షా స్వాములకు అన్నదాన కార్యక్రమం జరుగును అని వనపులి వాహన సేవాసమితి మరియు శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ కమిటీ వారు తెలియజేశారు. ఒకరోజు దీక్షా స్వాములకు అన్నదానం చేయాలనుకునేవారు 12116/– చెల్లించాలని, దాతలు ధన వస్తు రూపంలో సహకారం అందించాలని దాతలు 7382442444 నెంబర్ ను సంప్రదించాలని. వనపులి వాహన సేవాసమితి మరియు శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ కమిటీ వారు తెలియజేశారు.

## బాస్కెట్బాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో కృష్ణ

**నూజివీడు, నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**నూజివీడు పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహిస్తున్న ఎస్జీఎఫ్ బాస్కెట్బాల్ అండర్ 14 రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్ లో తూర్పుగోదావరి జట్టుపై తలపడి ఓటమిపాలైంది. అయితే కృష్ణాజిల్లా జట్టు నుంచి కుసుమ, ఆర్ వాహినిలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ వాకా నాగరాజు తెలిపారు.



# మూలపాడులో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు కృషి

**రూరల్ ప్రాంతాల్లో ఏసీఏ తరఫున క్రికెట్ గ్రౌండ్స్ ఏర్పాటు**
**ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్**
**మూలపాడు క్రికెట్ స్టేడియం పరిశీలన**





**ఇబ్రహీంపట్నం నవంబర్ 04(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూలపాడు క్రికెట్ స్టేడియంలో సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. క్రికెట్ అకాడమీ ఏర్పాటునకు సంబంధించి డిజైన్లు తయారు చేసి ఏడాదిలోపు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలోని డా.గోకరాజు లైలా గంగరాజు ఏసీఏ క్రికెట్ స్టేడియాన్ని సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు. మూలపాడు క్రికెట్ స్టేడియంలోని రెండు మైదానాలు పరిశీలించారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి, మూలపాడు స్టేడియాలను ఏడాదిలోపు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మూలపాడు క్రికెట్ మైదానంలో రెండో గ్రౌండ్ లో పిచ్ మరో నెలరోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే మూలపాడు క్రికెట్ స్టేడియంకు రావడానికి ఉన్న మూడుదారులను అభివృద్ధి చేసేందుకు నాయకులు, అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. మూలపాడు క్రికెట్ స్టేడియంకు త్వరలో మంచి రోజులు రానున్నాయని, క్రికెట్ స్టేడియంతో పాటు గోల్ఫ్ కోర్స్ కూడా రాబోతుందన్నారు.పరిస్థితులు అనుకూలించి గోల్ఫ్ కోర్స్ వస్తే ఇబ్రహీంపట్నం మండలంలో దాదాపు 400మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఇక ఏసీఏ గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెట్ క్రీడాకారులను వెలికి తీయటానికి పనిచేస్తుందన్నారు. ఐపీఎల్, ఏపీఎల్ రావటం వల్ల క్రికెట్ లో క్రీడాకారులకు చాలా అవకాశాలు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో క్రికెట్ గ్రౌండ్స్ లేని రూరల్ ప్రాంతాల్లో ఏసీఏ తరుఫున గ్రౌండ్స్ ఏర్పాటు చేయటానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు ప్రకటించారు. ఐపీఎల్ తో పాటు, ఇండియన్ క్రికెట్ టీమ్ లోకి ఏసీఏ తరుఫున ఎక్కువ మంది క్రికెటర్లు ఉండే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత ఐదేళ్లలో ఏసీఏ అధ్యక్షుడిగా ఉన్న వారు ఏరోజు రాష్ట్రంలో ఉన్న క్రికెట్ గ్రౌండ్ లను పరిశీలించేందుకు వెళ్లలేదని..తాము స్వయంగా గ్రౌండ్స్ పరిశీలించి వాటి అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ అడ్మిన్ మేనేజర్ జి.శ్రీనివాసరావు, కేడీసీఏ సెక్రటరీ ఎం.రవీంద్ర చౌదరి, కేడీసీఏ జాయింట్ సెక్రటరీ రజనీకాంత్ లు ఎంపీ ను సాదర స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు రామినేని రాజా, తెలుగు యువత జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు



**మచిలీపట్నం నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బాయిలర్స్ , ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి , కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం మచిలీపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొనున్న సందర్భంగా మచిలీపట్నం ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో ఎస్పి ఆర్ గంగాధర్ రావు మంత్రి ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు.

## కార్తీక మాసం మొదటి సోమవారం ప్రత్యేక పూజలు



**చేజర్ల నవంబరు 04 (వార్తాప్రభ)** మండలంలోని కోటితీర్థం పుణ్యక్షేత్రంలో వెలసి ఉన్న పరమేశ్వరుడికి భక్తులు కార్తీక సోమవారం మొదటి రోజున విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మొదటగా భక్తులు ఏటి గంగ స్నానాలు నిర్వహించి దీప దూప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు.కార్తీకమాసంలో తొలి సోమవారం రోజు కావడంతో భక్తులు తమ కోరికలను నెరవేర్చాలంటూ ఆ దేవుని ఆశీస్సులు పొందుటకు కోటితీర్థం శివాలయానికి తరలివచ్చారు. ప్రతి ఏటా మండలంలో పుణ్యక్షేత్రమైన ఈ కోటితీర్థ శివాలయానికి విశేష పూజలు చేసుకొనుటకు మరియు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు పొందుటకు ఈ పుణ్యక్షేత్రానికి తరలిరావడం ఆనవాయితీగా మారింది.అదేవిధంగా ఈ ఏట కూడా భక్తులు ఎక్కువ మొత్తంలో శివుని పూజలు అందుకోవడం జరిగినది.

# కెన్యా దేశంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా దీపావళి వేడుక

**మచిలీపట్నం నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతినీ, నిలుపరా నీ జాతి నిండు గౌరవమూ అని రాయప్రోలు సుబ్బారావు గారు రాసిన గీతాన్ని అనుసరిస్తూ .... ఏ దేశంలో వున్నా మన సంస్కృతీ, సంప్రదాయాలను పాటిస్తూ.... మన పండుగలను, సంప్రదాయాలను ప్రపంచం నలుమూలలా భారతీయులు పరిచయం చేస్తున్నారు. భారతీయ సాంప్రదాయానికి కొనసాగింపుగా కెన్యా చరిత్రలో మొట్టమొదటిసారిగా, స్టేట్ హౌస్‌లో హిందూ సమాజం దీపావళిని ఘనంగా నిర్వహించింది. భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలు మరియు వైవిధ్యం పట్ల కెన్యా యొక్క నిబద్ధతను సూచిస్తుంది. రిపబ్లిక్ ఆఫ్ కెన్యా అధ్యక్షులు డా. విలియం సమోయి రూటో హిందూ సంప్రదాయ వస్త్రాలు పైజామా కుర్తా మరియు కోటు ధరించి ఉత్సవాల్లో చురుకుగా పాల్గొన్నారు. హెచ్.ఇ. కెన్యా సామాజిక నిర్మాణంలో హిందూ సమాజం అంతర్భాగమని అధ్యక్షుడు రూటో తన ప్రసంగంలో ప్రశంసించారు. దేశం యొక్క సంక్షేమం కోసం హిందూ సమాజం అంకితభావాన్ని ఆయన మెచ్చుకున్నారు. శ్రేయస్సు, ఐక్యత మరియు చీకటిపై వెలుగు యొక్క విజయాన్ని దీపావళి ప్రతిబింబిస్తుందని అయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. హిందూ కౌన్సిల్ ఆఫ్ కెన్యా ఛైర్‌పర్సన్ శ్రీమతి సుజాత కోటంరాజు సభను ఉద్దేశించి ప్రసంగించారు మరియు దీపావళి యొక్క లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియచేశారు. సంక్షేమం మరియు దాతృత్వానికి హిందూ కౌన్సిల్ ఆఫ్ కెన్యా నిబద్ధతను ఆమె నొక్కిచెప్పారు, కెన్యా కమ్యూనిటీలకు ప్రయోజనం చేకూర్చే కౌన్సిల్ యొక్క వివిధ కార్యక్రమాలను పంచుకున్నారు. స్టేట్ హౌస్‌లో ఈ పవిత్రమైన పండుగను జరుపుకోవడానికి హిందూ సమాజాన్ని స్వాగతించినందుకు అధ్యక్షుడు రూటోకు శ్రీమతి కోటంరాజు కృతజ్ఞతలు తెలిపారు.కెన్యా హిందూ కౌన్సిల్ యొక్క ట్రస్టీ డాక్టర్ బిమల్ కంటారియా తన ప్రసంగంలో, కెన్యా యొక్క హిందూ సమాజం గత 200 సంవత్సరాలలో స్వాతంత్ర్య పోరాటం నుండి దేశ ఆర్థికాభివృద్ధి వరకు అందించిన ముఖ్యమైన సహకారాన్ని ఉద్ఘాటించారు. హిందూ సమాజం వారి కెన్యా సోదరులు, సోదరీమణులందరితో కలిసి దీపావళిని జరుపుకోవడానికి వీలుగా ప్రెసిడెంట్ రూటో దీపావళిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని డాక్టర్ కాంటారియా వినమ్రంగా రూటోని అభ్యర్థించారు. ఈ వేడుకలో హిందూ సంస్కృతి మరియు వారసత్వాన్ని నిర్వచించే భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే ఐదు భారతీయ రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం,




ప్రెసిడెంట్ రూటో మరియు ప్రథమ మహిళ రాచెల్ రూటోలకు శ్రీమతి కోటంరాజు మరియు డాక్టర్ కాంతరియా జ్ఞాపికను అందచేశారు. శ్రీమతి సుజాత కోటంరాజు మరియు ట్రస్టీ బిమల్ కాంతరియా కెన్యాలో హిందూ సమాజం నేతృత్వంలో నిర్వహించిన సంక్షేమం మరియు దాతృత్వ కార్యక్రమాలను వివరిస్తూ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఇ. జాతీయ అసెంబ్లీ స్పీకర్ మోసెస్ వెటాంగులా మరియు హెచ్.ఇ. గోదానా డోయో, మార్సాబిట్ కౌంటీ గవర్నర్, కెన్యాలోని హిందూ సమాజం మరియు దేశం కోసం ఈ ముఖ్యమైన సందర్భాన్ని జరుపుకోవడంలో చేరారు. సాంప్రదాయ బాణసంచా ప్రదర్శనతో వేడుక ముగిసింది, ఆకాశం ప్రకాశవంతమైన బాణసంచా రంగులతో నిండిపోయింది. హెచ్.ఇ. కెన్యా అంతటా 170 కంటే ఎక్కువ హిందూ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 500 మంది హిందూ సమాజ నాయకులకు అధ్యక్షుడు రూటో ఈ కార్యక్రమంలో ఆతిథ్యం ఇచ్చారు. ఈ వేడుక కెన్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది, భారతీయ పౌరులందరి వారసత్వాన్ని గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం కెన్యా దేశం యొక్క సాంస్కృతిక నిబద్ధతకు తార్కాణంగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.



## పెన్నానది నీట మునిగి వ్యక్తి మృతి

**పొధలకూరు నవంబరు 04 (వార్తాప్రభ)** మద్యం మత్తులో పెన్నానదిలో దిగి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని సూరాయపాళెం పెన్నానది వద్ద సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సూరాయపాళెం గిరిజన కాలనీకి చెందిన ఆదిపూడి వెంకయ్య (45) అనే వ్యక్తి మద్యం మత్తులో సరదాగా ఈత కొట్టేందుకు సమీపంలోని పెన్నానది వద్దకు వెళ్లాడని ఆ సందర్భంలో నీట మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ హనీఫ్ తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కన్నవారి ప్రబోధము



రోజూ బడికి పోవాలి
గురువుకు దండం పెట్టాలి
స్నేహితులను పలకరించి
తరగతిలోకి వెళ్ళాలి
క్రమశిక్షణ నేర్వాలి
చదువులెన్నో చదవాలి
శ్రద్ధగా ఆలకించి
వృద్ధిలోనికి రావాలి
సదా సాధన చేయాలి
విజ్ఞానము పొందాలి
నైతిక విలువలు నేర్చి
సంస్కారం కోరాలి
దేశభక్తి చూపాలి
దేశకీర్తి చాటాలి
మహనీయుల దారిలో
ఎదగాలి జీవితంలో
సోమరితనం వీడాలి
దురాలవాట్లు మానాలి
క్రమేణా జీవితాన
ఉన్నత స్థితికి చేరాలి
దేశం పేరు నిలపాలి
మాతృభూమిని తలవాలి
త్యాగమూర్తుల స్ఫూర్తితో
దేశమాతను కొలువాలి

–గద్వాల సోమన్న,
9966414580

# ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి.

## - ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్

**మచిలీపట్నం నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్య సేవలు శాఖ మంత్రి కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. జిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఇంచార్జ్ మంత్రి సోమవారం స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర గనులు భూగర్భవన రులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇన్చార్జి మంత్రి పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, బందరు పోర్ట్, ఫిషింగ్ హార్బర్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోనప్పటికీ, ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి విజన్ తో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పన లక్ష్యంగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఐటీ సెక్టర్ని అభివృద్ధి చేసి ఉపాధి ఉద్యోగ మార్గాలు కల్పించడం ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు అదే విధంగా కృష్ణా జిల్లాలో మల్లవల్లి పారిశ్రామిక వాడను మోడల్ ఇండస్ట్రియల్ కారిడారుగా 1122 ఎకరాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యమన్నారు. కృష్ణా జిల్లాలో అన్ని రోడ్లను



గుంతలు లేని రహదారులుగా అభివృద్ధి చేసేందుకు రు.14.76 కోట్లతో 239 కి.మీ. పొడవైన 45 రోడ్లు డిసెంబర్ లోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులు మచిలీపట్నం పోర్ట్, ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకునేలా ప్లాన్ చేసుకోవాలని, నెల రోజుల్లో మరోసారి రోజంతా అన్ని శాఖలు సమీక్షిస్తామన్నారు. రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు 94% మాండేట్ ఇచ్చారని సుపరిపాలన గుడ్ గవర్నెన్స్ అందించాలని ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు ప్రతి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెట్టించేందుకు ప్రతి జిల్లాకు ఇన్చార్జి మంత్రిని నియమించి వివిధ జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు కృష్ణాజిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్చార్జి మంత్రివర్యులు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. బందరు పోర్టు మన అందరి లక్ష్యం అన్నారు. తాళ్లపాలెం వద్ద బ్రిడ్జి నిర్మించినప్పటికీ అప్రోచ్ లేక నిరుపయోగంగా ఉందని అందుబాటులోకి తేవాలన్నారు. మండలంలో 34 పంచాయతీల్లో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి పంపులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఐదేళ్లలో చేయాల్సిన పనులు ప్రతి ఏడాది ప్రాధాన్యత క్రమంలో చేపట్టుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఈ నాలుగు శాఖల అధికారులు, శాసనసభ్యులతో చర్చించి, ఆయా నియోజకవర్గాలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ ద్వారా చేపట్టే పనులు సమీక్షలో కేంద్ర రాష్ట్ర నిధుల లభ్యతను బట్టి కొన్ని పనులు నాబార్డులో కూడా పెట్టాలని సూచించారు. గత ఐదేళ్లలో రైతులు తాము పండించిన పంట ఇంటికి తేవడానికి డొంక రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడ్డారని, డొంక రోడ్లు అభివృద్ధి చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం కారణంగా కృష్ణ వరద ప్రభావం ఎక్కువగా ఉందని, 12 లక్షల క్యూసెక్కుల వరద తట్టుకునే విధంగా కరకట్ట బలోపేతం చేయాలని, వచ్చే ఏడాది ఇలాంటి పరిస్థితి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలతో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వివిధ శాఖల అభివృద్ధి పై పిపిటి ప్రజెంట్ చేశారు. ఈ సమావేశం మినిట్స్ రికార్డు చేసి ఆయా శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం అన్ని శాఖల ఇంజనీరింగ్ విభాగాలతో సమావేశం నిర్వహించి సమీక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, జెడ్పి సీఈవో కన్నమ నాయుడు, వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు పాల్గొన్నారు

# ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం వల్ల రాష్ట్రాభివృద్ధికి భరోసా

**తెదేపా సభ్యత్వం వల్ల సాధారణ,ప్రమాదం, మరణానికి బీమాలు భరోసా**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమి తెదేపా ప్రభుత్వం వల్ల రాష్ట్రాభివృద్ధికి భరోసా.... అలాగే తెదేపా సభ్యత్వం వల్ల సాధారణ,ప్రమాదం మరణాలకు భీమా భరోసా ఉంటుందని తెదేపా నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత నాయకులు పైలా సతీష్– తమ్మిన శేఖర్ల ఆధ్వర్యంలో విజయవాడ చిట్టినగర్ గౌతమ్ స్కూల్ ఎదురుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం మరియు ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్ బేగ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం 100 రూపాయలు కట్టి తీసుకోవడం వల్ల 2,00,000/- సాధారణ భీమా ,5,00,000/- ప్రమాద బీమా వర్తిస్తాయని అలాగే మట్టి ఖర్చుల నిమిత్తం తక్షణమే 10,000/- మంజూరు చేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని వారి కుటుంబానికి ఒక భరోసా కల్పించాలని కోరారు. అలాగే చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను కూడా మొదలుపెట్టి పట్టభద్రులను గుర్తించి ఓటు నమోదు చేస్తున్నామని తెలియజేశారు.తెలుగు యువత నాయకులు ఈ సభ్యత నమోదు బాధ్యత తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతను ప్రోత్సహిస్తే పార్టీని బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారనడానికి ఇది ఒక నిదర్శనమని తెలియజేశారు. తెలుగు యువత నాయకులు పైలా సతీష్,తమ్మిన శేఖర్ తదితరులు సాయంత్రం వరకు శిబిరంలో ఉండి ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజల నుండి పార్టీ సభ్యత్వాలను 100కు పైగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పదుల సంఖ్యలో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ , జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్ , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బుర కనకారావు , పలు డివిజన్ల మాజీ అధ్యక్షులు ఈది నాగేశ్వరావు ,సందక సురేష్, పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి మైలపల్లి రాజు,ముక్కెర భాస్కర్,బ్రహ్మ రెడ్డి ,పూజల శ్రీనివాస్ , రాంపిళ్ళ సూరిబాబు,పైలా దుర్గారావు,మజ్జి, అనిల్,పోతిన కొండ,మైలపిల్లి అప్పన్న, తెలుగు దేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి మంచి కంటి సుబ్బారావు కేజీ వెండి బహుకరణ



**పామూరు నవంబర్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి పామూరు పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు సి ఎస్ పురం రోడ్డులోని ఈనాడు జెంట్స్ షో రూమ్ అధినేత మంచి కంటి వెంకట సుబ్బారావు సోమవారం అమ్మవారికి రజిత వాకిలి కొరకు కేజీ వెండిని దేవస్థానం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంచి కంటి సుబ్బారావును దేవస్థానం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏల్చూరి బాలకొండలరావు, గోస్ట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలు



**కలువాయి నవంబరు 04 (వార్తాప్రభ)** మండలంలోని వెంకటరెడ్డి పల్లి నేషనల్ హైవేలో సోమవారం ఓ ఆటో బోల్తా పడటంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి.పల్లవోలు గిరిజన కాలనీకి చెందిన రాజు గంగాభవానికి ఆదివారం రాత్రి వివాహం అయింది.ఉదయాన్నే కుటుంబ సభ్యులతో కలసి దేవుని దర్శనం కొరకు పెంచలకోన కి ఆటోలో వెళ్తుండగా వెంకటరెడ్డి పల్లి నేషనల్ హైవేలో ఆటో బోల్తా పడింది.ఈ ఘటనలో పలువురు చిన్న గాయాలతో బయటపడ్డారు. అల్లూరు మల్యాద్రి అనే వ్యక్తికి అదిక గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్ లో ఆత్మకూరు హాస్పిటల్ కి తరలించారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన శ్రీరాములు

**పెనుకొండ: నవంబరు 04 (వార్తాప్రభ)** పెనుకొండ పట్టణంలోని శ్రీరాములయ్య కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త అనిల్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు అనిల్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, మల్లి ఖార్జున తదితరులు ఉన్నారు.

# మందు బాబులకు గుణపాఠం చెప్పిన మెజిస్ట్రేట్

**గుంటూరు నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి ):–** ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి ఆయా ద్విచక్ర వాహనాలతో రోడ్లపై బలాదూర్ గా సంచరించే వారిపై ఉక్కుపాదం మోపాలని గుంటూరు జిల్లా ఎ.స్పీ యస్. సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు గుంటూరు అర్బన్ ట్రాఫిక్ డి.యస్.పి యం.రమేష్ ఆజ్ఞాపనతో సత్వరమే స్పందించిన ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఆకుల అశోక్ కుమార్ తన బృందంతో కలిసి గట్టి నిఘూతో మాటువేసి మద్యమును పూటుగా సేవించి రోడ్లపై ఇష్టానుసారంగా పెట్రేగిపోతున్న ఆరుగురు ముందు ప్రియులను గుర్తించి ఎలాంటి రికమండేషన్లకి తావ్వివకుండా నిర్మొహమాటంగా డ్రంకన్ డ్రైవ్ విధులను నిర్వర్తించి విధుల నిర్వహణలో పట్టుబడ్డ ఆరుగురు కైపు వ్యక్తులను అదుపులోకి తీసుకుని గుంటూరు నగరంలోని అదనపు జూనియర్ సివిల్ కోర్టులో హాజరు పరచగా గౌరవ న్యాయమూర్తి కె.లత డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఆరుగురు మందు ప్రియులలో ఐదుగురికి ఒకొక్కరికి పదివేల రూపాయలు చొప్పున జుల్మాన విధించి , మరొక వ్యక్తికి మాత్రం రెండు రోజుల పాటు చెరసాలలో కారాగార వాసాన్ని అనుభవించాలని తీర్పుని వెల్లడించారని గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ ఏ. అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ బడాయి కోరుగా మద్యం జోలికి వెళ్ళి ప్యాషన్ జీవితంగా మల్చుకొని లేనిపోని అగచాట్లును కొని తెచ్చుకోవడం మూలంగా తమ జీవితాలను రోడ్డపాలు చేసుకోకుండా సావ్యంగా పిల్లాపాపలతో పాటు కుటుంబసమేతంగా సగౌరవంగా సమాజంలో హాయిగా బ్రతకాలని సూచించారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "78" ఫిర్యాదులు.





**విజయవాడ పశ్చిమనవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ నేపధ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి.లు కె. ఉమామహేశ్వర రాజు, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణ మూర్తి నాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 78 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 11, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 13, భూవివాదాలకు సంబంధించినవి 1, వివిధ మోసాలకు సంబంధించినవి 29, వేధింపులకు సంబంధించినవి 12, దొంగతనాలకు సంబంధించినవి 2, సైబర్ నేరాలకు సంబందించినవి 1, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 9, మొత్తం 78 ఫిర్యాదులును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు ఉమా మహేశ్వర రాజు, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణ మూర్తి నాయుడు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# ప్రజల ప్రాణాలు హరిస్తున్న ఎన్టీటీపీఎస్ మాకొద్దు

**ఎన్టీటీపీఎస్ కు మరోసారి కాలుష్య ఉద్యమ సెగ**

**రోడ్డు ఊడ్చి బూడిదను ప్లాంట్ లోపలికి విసిరిన ఆందోళనకారులు**





**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఎన్టీటీపీఎస్ అధికారులకు మరోసారి కాలుష్య ఉద్యమ సెగ తగిలింది. బూడిద కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ కొండపల్లి పట్టణ ప్రజలు ఎన్టీటీపీఎస్ కొత్త గేటు ఎదుట ఆదివారం బైఠాయించి ధర్నా చేశారు. ఆందోళనకారుల రాకను గమనించిన భద్రతా సిబ్బంది ముందుగానే గేట్లు మూసివేశారు. దీంతో ఆందోళనకారులు గేటు ఎదుట రోడ్డుపై బూడిదను ఊడ్చి ప్లాంట్ లోకి విసురుతూ నిరసన తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు, బూడిద ట్యాంకర్లను లోనికి వెళ్లనీయకుండా.. బయటకు రాకుండా దిగ్బంధించారు. గేటు ముందు బైఠాయించి ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజల ఆరోగ్యాలు, ప్రాణాలను హరిస్తున్న ఎన్టీటీపీఎస్ మాకొద్దు అని నినాదాలు చేశారు. అనంతరం బూడిద చేతులతోనే అల్పాహారం భుజిస్తూ వినూత్న నిరసన తెలిపారు. బూడిద కాలుష్యంతో నిత్యం చచ్చిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పష్టమైన హామీ లభించే వరకు వెనుదిరిగేది లేదు.. నిరసన ఆపేది లేదని స్పష్టం చేశారు. దీంతో అధికారులు చర్చలకు ఆహ్వానించారు. తూతూమంత్రం హామీలకు తలొగ్గేది లేదని, ఇప్పటి వరకు మోసపోయింది చాలు.. చీఫ్ ఇంజనీర్ వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైన నిరసన కార్యక్రమం 11:30 గంటల వరకు కొనసాగింది. ఆందోళనకారుల డిమాండ్ కు తలొగ్గి కొత్తగేటు వద్దకు చేరుకున్న చీఫ్ ఇంజనీర్ పై నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఆరు నెలల క్రితం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేశారని ప్రశ్నించారు. ఈఎస్పీల మరమ్మతుల నిమిత్తం గత ప్రభుత్వం రూ.18 కోట్లు విడుదల చేసిందని, విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ఆరు నెలలు సమయం కావాలని, వర్షాకాలంలో ఓవర్ హాలింగ్ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించగా ఇప్పుడు విద్యుత్ డిమాండ్ ఉందని, ఓవర్ హాలింగ్ ఇవ్వడం కుదరదని సీఈ సమాధానమిచ్చారు. నాసిరకం బొగ్గు వినియోగించడం వల్ల బూడిద కాలుష్యం పెరిగిపోతుందని చెప్పగా చీఫ్ ఇంజనీర్ అంగీకరించారు. 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ లో ఈఎస్పీలు, సైలోలు లేకపోవడంతో నేలపై వదిలేస్తున్న బూడిద పట్టణాన్ని కమ్మేస్తుందని చెప్పగా అది వాస్తవమేనన్నారు. ఈఎస్పీలు, సైలోలు ఏర్పాటు చేయకుండా ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో ఎందుకు చెలగాటం ఆడుతున్నారని ప్రశ్నించగా సీఈ సమాధానం ఇవ్వలేకపోయారు. నివాస ప్రాంతాలు, పాఠశాలలకు సమీపంలో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఏర్పాటు చేయబోతున్న బొగ్గు స్టాక్ యార్డును నిలిపివేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎన్టీటీపీఎస్ యాజమాన్యానికి ఇచ్చిన గడువు ముగిసిందని మరో నెల రోజుల్లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోకపోతే కాలుష్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆందోళనకారులు హెచ్చరించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# బందర్ రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలు తొలగింపు.

**హాకార్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసు ఉన్నతాధికారులు**






**,విజయవాడ పశ్చిమ నవంబర్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బందర్ రోడ్డుపై హాకర్లు పలు వ్యాపారాలు చేస్తూ రోడ్డును ఆక్రమించడం వల్ల రహదారులపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోతుంది. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. రహదారులపై ట్రాఫిక్ రద్దీని తగ్గించి రోడ్డు ప్రమాదాల నివారించాలనే సదుద్దేశంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు, ఏ డి సి పి ఏ వి ఎల్ ప్రసన్నకుమార్, పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యు. రామారావు సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆటోనగర్ గేట్ వరకు బందర్ రోడ్డు వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించి హాకార్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ఇక నేనే డాన్

● ఏ మాఫియా అయినా నేనే చేయాలి..... ● రేషన్ మాఫియాకు తెలుగు తమ్ముడి ఫోన్ ● ఇసుక అక్రమ రవాణాలోనూ తెలుగు తమ్ముడి ప్రధాన పాత్ర ● సీఐ, తహసీల్దార్ ను మేనేజ్ చేశానంటూ వ్యాఖ్యానించడంపై చర్చ వైరల్ అయిన ఆడియో రికార్డు ● సీఐ, తహసీల్దార్ మౌనం పై సందేహాలు




**అధికారులను మేనేజ్ చేసా అంటూ వ్యాఖ్యానం? అధికారుల మౌనం పై విమర్శలు**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 04 (వార్తా ప్రభ ప్రతినిధి):–** రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగు తమ్ముళ్ల కళ్లు అక్రమ వ్యాపారాలపై పడ్డాయి. ఓవైపు ఇసుక, మద్యం వ్యాపారాల్లో తలదూర్చితే చర్యలు తీసుకుంటామని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిస్తున్నా తమ్ముళ్లు పెడచెవిన పెడుతున్నారు. మండల పరిధిలోని తమ్ముళ్లు ఇప్పటికే బూడిద, ఇసుక, మద్యం అక్రమాల్లో ఎంట్రీ ఇచ్చేశారు. యథేచ్ఛగా ఇసుక, బూడిద అక్రమ రవాణా చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇదిలా ఉంటే రేషన్ మాఫియాలో కూడా తమ్ముళ్లు తలదూర్చడం చర్చనీయాంశమవుతోంది. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని మాఫియా కొనుగోలు చేసి కాకినాడ పోర్టుకు తరలిస్తోంది. ఇందులో కూడా తెలుగు తమ్ముళ్లు ఎంట్రీ ఇస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడుకు చెందిన తెలుగు తమ్ముడు ఇక్కడ నేనే రాజునంటూ బుసలు కొడుతున్నాడు. రేషన్ బియ్యం నా వాళ్ల దగ్గరే కొనాలి.. పాత వారు రారు.. నేను ఇబ్రహీంపట్నం సీఐ, తహసీల్దార్ తో మాట్లాడుకున్నాను.. ఇబ్బంది ఉండదు అని రేషన్ మాఫియా సభ్యుడికి ఫోన్ లో స్వీట్ గా చెప్పేశారు. మరోవైపు ఇదే రాజు ట్రాక్టర్ కు రూ.800 వసూలు చేసి మూలపాడు నుంచి ఇసుక అక్రమ రవాణాకు తెగబడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ వైపు రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెబుతుంటే.. తమ్ముళ్లు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో భాగస్వాములు కావడం విమర్శలకు తావిస్తోంది.

మూలపాడుకు చెందిన తెలుగు తమ్ముడు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్, తహసీల్దార్ లను మేనేజ్ చేశానని మాట్లాడటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. నిజంగా మేనేజ్ చేశారా? మేనేజ్ చేయకుండా చేశానని ఎందుకు చెబుతాడు? చేసినా చేసి ఉండొచ్చు.. లేక అధికార పార్టీ అనే ధైర్యంతో మేనేజ్ చేశానని అబద్ధం చెప్పి ఉండొచ్చు? ఏదైనా జరగొచ్చు... అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటివరకు ఎంసెంపై అధికారులు నోరు మెదపక పోవటం విమర్శలకు తావిస్తుంది.

# "పశుగణ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం"

**పశువైద్యాధికారి అనిల్ రెడ్డి**



**అడ్డగూడూరు: నవంబర్ 04( వార్త ప్రభ)** అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి, లక్ష్మీదేవి కాల్వ గ్రామాలలో గోపాలమిత్ర సెంటర్లోని జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం జరిగింది. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది... అదేవిధంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.. రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది, పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు పశువైద్యాధికారి అనిల్ రెడ్డి స, వి ఎల్ వో, శ్రీరాములు, వి ఏ ఈశ్వరయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ మర్రి మహేష్, గోపాల మిత్రులు బండి కొమురయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి ఆలయంలో నాగులచవితికి విస్తృత ఏర్పాట్లు.





**మోపిదేవి: అవనిగడ్డ: నవంబర్ 4(వార్తాప్రభ ప్రతినిధి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో నాగులచవితి పండుగను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేశారు.నాగులచవితి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి దర్శనానికి రానున్నారు.భక్తజనులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా ఆలయ కమీషనర్ దాసరి శ్రీరామ్ వరప్రసాద రావు నేతృత్వంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాటు పూర్తి చేశారు.తెల్లవారుజామున గం 2.30 లకు నాగపుట్ట వద్ద ప్రత్యేక పూజల అనంతరం గర్భాలయంలో కొలువైన స్వామి వారి కి విశేష అభిషేకములు చేయనున్నారు. తదుపరి సాధారణ భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.ఈ సందర్భంగా ఆలయానికి చేసిన విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి

# నూజివీడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంప్



**నూజివీడు,నవంబర్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**నూజివీడు కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత డెంటల్ క్లినిక్ ఏర్పాటు చేశారు. వైద్యులు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దంత సంబంధమైన వ్యాధులతో పలు రకాలైన దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమిస్తాయి అన్నారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఉచిత దంత చికిత్స అందించినట్లు చెప్పారు. రాబోయే రోజులలో సబ్సిడీపై మరింత మెరుగైన చికిత్స అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 15వ అదనపు జిల్లా జడ్జ్ నాగ శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ షేక్ పెద ఖాసిం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ హరిబాబు, సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి శివ పార్వతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి సత్య ప్రకాష్, దంత వైద్యులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ రచన శ్రీ, డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ గ్లోరీ పాల్గొన్నారు.




# విద్యార్థులకు సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం గూర్చి అవగాహన సదస్సు.

**కైకలూరు టౌన్ ఎస్సై డి వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో ఆటపాక జడ్పీహెచ్ స్కూల్లో సదస్సు.**



**కైకలూరు అక్టోబర్ 4 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ ఐపీఎస్ యొక్క ఆదేశాల ప్రకారం, ఏలూరు డీయస్పీ కైకలూరు డి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణ లో, కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ పి కృష్ణ ఆధ్వర్యంలో ఆటపాక జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు అవగాహనా కార్యకమం నిర్వహించిన కైకలూరు టౌన్ ఎస్సై డి. వెంకట్ కుమార్ , ఆర్.శ్రీను లు,ఈ అవగాహనా కార్యక్రమం లో చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడి ఫోక్సో చట్టం గురించి, ఆడవారిపై జరుగుతున్న దాడుల గురించి, సైబర్ క్రైమ్ గురించి, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి, సోషల్ మీడియా పట్ల ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

**చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి భరోసా**

**టిడిపి వాణిజ్యవిభాగం నాయకులు రాజు సోలంకి**



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 4, ((వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం సభ్యత్వం తీసుకుంటే అనేక ప్రయోజనాలు వున్నాయని, కార్యకర్తలకు మంచిభరోసా నిస్తోందని తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు రాజు సోలంకి చెప్పారు. సోమవారం 37వ డివిజన్ సామారంగం చౌక్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని సారధ్యంలో 37 వడివిజన్ టీడిపి అధ్యక్షులు పిళ్ళా సుదర్శన రావు అధ్యక్షతన తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు సోలంకిమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం జనరంజకంగా పరిపాలన అందిస్తూ రాష్ట్రాభివృద్ధికి భరోసా అని చెప్పారు.ఈకార్యక్రమంలో పిళ్ళా సుదర్శనరావు మాట్లాడుతూ తెలుగుదేశం సభ్యత్వ కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన కనబడుతోందని చెప్పారు. తమడివిజన్లో ఎక్కువగా వున్న వ్యాపార, వాణిజ్యవర్గాల వారు టిడిపి సభ్యత్వాలను తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధులుగా విచ్చేసిన రాజు సోలంకి, బోసు, శ్రీరామ్ వెంకట సుబ్బారావు చేతుల మీద సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలోటిడిపిడివిజన్ ప్రధాన కార్యదర్శి అమరా మురలీక నాయకులు అల్లాడ మురళీ, బూత్ కమిటీ అధ్యక్షులు మెండి జ్యోతి, కాటువల్ల శివ, నాగకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు రేపు అన్నదానం

**దాతలు..లక్కు సురేష్ రెడ్డి, లక్కు వెంకటరామిరెడ్డి**



**పొదలకూరు నవంబరు 04 (వార్తాప్రభ)** శివాలయంలో సోమవారం అయ్యప్ప భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆల్తుర్తి గ్రామానికి చెందిన లక్కు సురేష్ రెడ్డి తెలిపారు.ఈయన గత 18 సంవత్సరాల నుండి ప్రతి ఏడాది అయ్యప్ప మాల వేస్తూ, అనేక మంది చేత స్వామి మాల వేయిస్తూ దీక్షలో వున్న స్వాములకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంటారు. అందులో భాగంగా రేపు స్థానిక శివాలయంలో సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు తన సొంత ఖర్చుతో అన్నదానం చేస్తున్నట్లు అన్నారు. కావున మాల ధారణ చేసిన ప్రతి ఒక్కరూ పాల్గొనవలసినదిగా కోరారు.

# పైపులైనుకు మరమ్మత్తులు చేపట్టండి మహా ప్రభో



**జగ్గయ్యాపేట నవంబర్ 4 (వార్తప్రభ)**పైపులైన్ లీకేజీ కారణంగా గత కొన్ని నెలలుగా పైప్ లైన్ ద్వారా లీకైన నీటితో రోడ్డు బురద మయంగా మారి నిత్యం ఎవరో ఒకరు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారని తక్షణమే పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని పుట్టం పుల్లారావు, సిపిఎం పార్టీ నాయకులు కోరారు. మండలంలోని పేర్ మహమ్మద్ పేట గ్రామంలో పుట్టం పుల్లారావు హోటల్ జగ్గయ్యపేట వెళ్లే అడ్డరోడ్డు వద్ద భూమిలోని వాటర్ పైపులైను లీకేజీ అయ్యింది. ఈ విషయంపై అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పినప్పటికీ ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ షేక్ నాగులుకు విషయాన్ని వివరించారు. దీంతో తక్షణమే స్పందించిన జూనియర్ అసిస్టెంట్ నాగులు సంఘటన స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణమే పైప్ లైన్ మరతులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఆసుపత్రి అభివృద్ధికి సమిష్టిగా పని చేయండి-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● అభివృద్ధి కమిటీ చైర్మన్ గా చారుగండ్ల ప్రసాదు ప్రమాణ స్వీకారం ● డైరెక్టర్లుగా జెల్లి కృష్ణ, షేక్ షేహనాజ్ బేగం

● ఆసుపత్రిలో ఎక్విప్ మెంట్స్ కు ఎమ్మెల్యే స్వంత నిధులు రూ.2 లక్షలు అందజేత







**మైలవరం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కి కమిటీ చైర్మన్, డైరెక్టర్లు సమిష్టిగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.స్థానిక సి ఎస్ సి ఆవరణలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వసంత సమక్షంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ గా చారుగండ్ల ప్రసాదు ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లు గా జెల్లి కృష్ణ, షేక్ షేహనాజ్ బేగం ప్రమాణ స్వీకారం చేశారు.తొలుత ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఆసుపత్రిలో తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. సిబ్బంది కొరత, క్లీనింగ్, అవసరమైన ఎక్విప్ మెంట్, సీసీ కెమెరాల ఏర్పాటు, సిబ్బంది పనితీరు గురించి చర్చించారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆదేశించా రు.సభ్యుల ప్రమాణస్వీకారం అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మైలవరం ప్రభుత్వాసుప త్రి అభివృద్ధికి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచిం చారు.మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలుగా మార్పు చేసి తన హయాంలో నూతన భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు.రోగులకు, వైద్యులకు మధ్య అనుసంధానంగా కమిటీ సభ్యులు పనిచేయాలన్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి రోగులు వచ్చే పరిస్థితిని ఆసుపత్రిలో కల్పించాలన్నా రు.ప్రభుత్వం నుంచి ఆసుపత్రికి రావల సిన నిధులు మంజూరయ్యేలా చూస్తా నని అన్నారు.అలాగే దాతల సాయాన్ని అందిపుచ్చుకొని ఆసుపత్రిలో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నా రు.తన వంతుగా రూ.2 లక్షలు ఆసుపత్రిలో పరికరాల కోసం స్వంత నిధుల ఇస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి ఆసుపత్రి సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎన్టీఆర్ జిల్లాలో అత్యుత్తమ ఆసుపత్రిగా మైలవరం గవర్నమెంట్ హాస్పిటల్ కి మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడి వొ పి.అనురాధ,ఆసుపత్రి ఏవొ డా. జయ ప్రకాష్,గ్రామ సర్పంచ్ మంజు భార్గవి, మైలవరం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్,ఆసుపత్రి వైద్యులు జెరూషా , డా.అమర్,సిబ్బంది వివిధ గ్రామాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ చేయూత



**కోడూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని వి.కొత్తపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్వం కోల్పోయిన గోవాడ లక్ష్మీ కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోడూరు మండల శాఖ వారి చేయూత అందించారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, కృష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ శాఖ వారు అందించిన గృహ ఉపకరణ వస్తువులు అందించారు. కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సొంతంగా 25 కేజీల బియ్యం కూర కాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శాఖ సభ్యులు జొన్నా రవిశంకర్, రేపల్లె యోగ ప్రకాష్, గోనా వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ఉచితంగా ఉపకరణాలు అందిస్తాం

● ఉపకరణముల గుర్తింపు శిబిరాన్ని ప్రారంభించిన వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** దివ్యాంగులకు, వయోవృద్ధులకు సేవ చేసేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అలుపెరగని కృషి చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు,మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం తెలిపారు. రామచంద్రపురంలోని ఎన్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ALIMCO సంస్థ సౌజన్యంతో జరిగిన దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా ఉపకరణములు పంపిణీ చేసేందుకు నిర్వహించిన గుర్తింపు శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు పట్ల మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్నారని, అవసరమైన,అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.నేటి సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే మనసు కలిగి ఉండటమే గొప్ప విషయమని, దివ్యాంగులకు, వృద్ధులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా మంత్రి భావిస్తున్నరని అన్నారు. ఆపదలో ఉన్నవారికి వ్యక్తిగతంగా,ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ శిబిరానికి హాజరైన దివ్యాంగులకు త్వరలోనే ఉపకరణములు పంపిణీ చేస్తామని చెప్పారు. ఉపకరణములు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన ALIMCO సంస్థ ప్రతినిధులు ఈడీపీ ప్రసన్న కుమార్ రష్మీ రంజన్,రాజా బాబు తదితరులను అభినందించారు. ALIMCO సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ గుర్తింపు శిబిరానికి సుమారు 400 మంది హాజరు కాగా 350 మంది వరకు అర్హులను గుర్తించామన్నారు. వీరికి త్వరలోనే ఉపకరణములు అందజేస్తామని తెలిపారు.ఈ శిబిరంలో మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి,వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఎం పి పి.అంబటి భవాని, ఎంపీడీవో కె.పద్మ జ్యోతి,కూటమి నాయకులు పాల్గొని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు మంత్రి సుభాష్ అందిస్తున్న సేవలను ప్రస్తుతించారు.ముఖ్యంగా వికలాంగులకు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మంత్రి సుభాష్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ శిబిరంలో రామచంద్రపురం, మండపేట నియోజక వర్గాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఆంధ్రా విశ్వవిద్యాలయం హిందీ విద్యార్థులకు రూ. లక్ష సాయం అందించిన అచార్య యార్లగడ్డ

● విద్యా సంబంధిత అభ్యాసములకు మద్దతుగా యర్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ లక్ష విరాళం



**విశాఖపట్నం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** విద్యా సంబంధిత అభ్యసనలకు మద్దతుగా పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఆంధ్రా విశ్వవిద్యాలయం హిందీ విభాగం విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నవంబర్ 27 నుండి డిసెంబర్ 3 వరకు జరిగే వారి విద్యా పర్యటనకు ఈ నిధులు సహాయ పడతాయి. సోమవారం ఉదయం విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన వేడుకలో యార్లగడ్డ సమకూర్చిన చెక్కును ప్రిన్సిపాల్ అచార్య నరసింహారావు శాఖాధిపతి అచార్య ఎన్.సత్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమం తరగతి గది వెలుపల విద్యార్థుల విద్యా అనుభవాలను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. కార్యక్రమం సందర్భంగా, అచార్య లక్ష్మీ ప్రసాద్ యాత్ర యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ము ఖ్యంగా వారణాసితో సహా విద్యార్థులు సందర్శించే గమ్యస్థానాల సాంస్కృతిక, చారిత్రక విలువను వివరించారు. ఈ ప్రాంతం యొక్క గొప్ప వారసత్వం, అక్కడ జన్మించిన ప్రభావవంతమైన కవుల గురించి తెలుసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ అనుభవం హిందీ భాష, సాహిత్యంపై వారి అవగాహనను మరింతగా పెంచుతుందన్నారు. ఆగ్రాలోని హిందీ సంస్థాన్‌ను సందర్శించాలని కోరారు, అక్కడ హిందీ భాషా ప్రచారం, అభివృద్ధికి చేస్తున్న వివిధ ప్రయత్నాలను గమనించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అచార్య నరసింహారావు మాట్లాడుతూ హిందీ విభాగానికి లక్ష్మీప్రసాద్ గౌరవ అచార్యుని హోదాలో నిబద్ధతతో కూడిన సేవలు అందిస్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో హిందీ భాషా ఉన్నతికి విశేష కృషి చేశారని కొనియాడారు. హిందీ విభాగానికి యార్లగడ్డ విలువైన ఆస్తిగా అభివర్ణించారు. విభాగాధిపతి అచార్య ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ, శాఖాపరంగా చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి వైఎల్పి సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చిత్రకళ పోటీలలో అప్పనవీడు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** ది 03-11-2024 న ఒంగోలు లో సృష్టి ఆర్ట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ చిల్డ్రన్ యూత్ & పెయింటింగ్ కాంపిటీషన్ లో అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 9 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. 75 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ ను పొందారు. డ్రాయింగ్ మాస్టర్ రజినీకాంత్ చిత్రకళ విపంచి అవార్డును అందుకున్నారు.వీరిని ప్రధానోపాధ్యాయులు తోట పుష్పవతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోగంటి లక్ష్మీ దుర్గ, పేరెంట్స్ కమిటీ సభ్యులు ,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు సబ్బిటి నరసింహమూర్తి, డివి రమణ, అభినందించారు.

## ఓటు నమోదుకు ఆరు వరకు అవకాశం - తాసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్



**ఆగిరిపల్లి,నవంబర్ 4 (వార్తాప్రభ) :** ఈ నెల ఆరవ తేదీ వరకు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు కొరకు అర్జీలు దాఖలు చేయాలని తాసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్ తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి ఓటు నమోదు కొరకు అర్జీల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం గా ఈనెల 6 తేదీ తో దరఖాస్తుల ప్రక్రియ ముగుస్తుందన్నారు. మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో, ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తాసిల్దార్ కోరారు.

## హనుమాన్ జంక్షన్ లయన్స్ సేవలు అమూల్యం : గవర్నర్ గద్దె శేషగిరి




**హనుమాన్ జంక్షన్, విజయవాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ సభ్యులు నిరంతరంగా తమ అమూల్యమైన సేవలు అందిస్తూ తోటి వాడికి సహాయం చేస్తున్నారని లయన్స్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి అన్నారు. ఆదివారం విజయవాడ అన్నే వారి కళ్యాణ మంటపం లో జరిగిన లయన్స్ రెండవ జిల్లా కేబినెట్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన తక్కువ సమయంలోనే డిస్ట్రిక్ట్ 316 డి ని ప్రగతిపథంలో మీ అందరి సహకారంతో నడిపిస్తున్నానని అన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు ప్రజలు అల్లాడిపోయారని వారికి మన లయన్స్ నాయకులు ఎనలేని సహకారం అందించారని ప్రశంసించారు. అలాగే వరద బాధితుల కోసం లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి 10,000 డాలర్లు ఎమర్జెన్సీ గ్రాంటు క్రింద మంజూరయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ గద్దె శేషగిరి హనుమాన్ జంక్షన్ లో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి స్పందించారు. లయన్స్ క్లబ్ నాయకులు డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణా రావు , డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ లయన్ తాడి రంగారావు, హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణ రావు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి వి పి. ఎస్ ఆంజనేయులు, మాజీ గవర్నర్లు కంకణాల శ్రీనివాసరావు, మిరియాల వేంకటేశ్వరరావు, శ్రీహరి రావు, లింగం శివ శంకర్, శంకర్ గుప్త, కేబినెట్ సభ్యులు చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, ముత్యాల రామారావు, చలసాని ఈశ్వర్, అక్కినేని లక్ష్మీ ,మద్దినేని చక్రధర్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టగుంట వెంకట సతీష్ హెల్త్ ఫౌండేషన్ & ఆంధ్ర హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో సుగర్ పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్, విజయవాడ జూబిలీ, విజయవాడ డైమండ్స్ హోస్ట్ చేశాయి.

## కోడిపందాల శిబిరంపై పోలీస్ దాడులు.. 11 మంది అరెస్ట్



**కోడూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో కోడిపందాల శిబిరంపై కోడూరు పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. (పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు) ఆదివారం రాత్రి మాచవరం గ్రామంలో నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై కోడూరు ఎస్సై చాణిక్య తన యొక్క సిబ్బందితో దాడి చేసి 11 మంది జోదరులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 8 మోటార్ సైకిళ్లను, 9 కోడిపుంజులను, 4 కోడి కత్తులు రూ16,920/- నగదును స్వాధీన పరుచుకుని వారి మీద కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

## అర్జీదారుల సమస్యల పట్ల పరిష్కారం చూపాలి -కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** అర్జీ దారుల సమస్యల పట్ల తక్షణమే స్పందించి నిర్దేశిత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎం. ఝాన్సీ రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.మదన్మోహన్రావులు అర్జీదారుల నుండి 180 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమానికి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను సావధానంగా విని కొన్ని సమస్యలకు అందు బాటులో ఉన్న జిల్లా స్థాయి అధికారులను సంప్రదించి పరిష్కార మార్గాలు చూపారు. ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మీకోసం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా సమస్యల పట్ల పూర్తి అవగాహనతో నిష్పక్షపా తంగా విచారణ చేసి, గడువులోగా పరిష్కార మార్గాలు నాణ్యతతో చూపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఏ స్థాయిలో సమస్యను ఆ స్థాయిలోనే పరిష్కరించాలని ఆదేశించారు.మీకోసం కార్యక్రమంలో ఆన్లైన్లో వచ్చే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో సంబంధిత శాఖాధికారి లాగిన్ను ఓపెన్ చేసి పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని,సమస్య తమ శాఖ పరిధిలోనిది కానట్లయితే సరైన కారణాలు స్పష్టంగా చూపుతూ తిరస్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీలను అర్జీదారుని సంతకం ఫోటోలతో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు.ఎట్టి పరిస్థితులలోనూ ఒకే అంశంపై మళ్లీ మళ్లీ ఫిర్యాదులు నమోదు కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయి తీరాజ్ ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ లు రామకృష్ణారెడ్డి, సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డి సి హెచ్ ఎస్.కార్తీక్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు లేని రోడ్లే లక్ష్యం

● 20 కోట్లతో పలు రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు ● నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తా ● ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రభుత్వం.. మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు /చాట్రాయి, నవంబర్ 4 (వార్తాప్రభ) :** ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రా భివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. ఆది వారం చాట్రాయి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శంకుస్థాపన చేశారు. చాట్రాయి మండలం చాట్రా యి గ్రామంలో రూ 25 లక్షలు, చనుబండ గ్రామంలో రూ 50 లక్షలతో సిసి రోడ్లకు పనులుకు మంత్రి శంఖుస్థాపన చేశారు. చాట్రాయి గ్రామంలో రోడ్ల మరమ్మత్తులకు రూ.30 లక్షల పనులు ప్రారంభించారు. అనంతరం చనుబండ గ్రామంలో గుంతలు లేని రోడ్డు నెట్ వర్క్ పనులను మంత్రి పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ప్రోక్లైనర్ ఎక్కి గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చనుబండ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ చేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.820 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో 76 కోట్ల రూపాయలతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనులన్నింటినీ సంక్రాంతి లోపు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుందాం జనవరి అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రంలో పర్యటించే సందర్భంలో ఎక్కడైనా గుంతలతో కూడిన రోడ్డు కనబడితే సంబంధిత అధికారులు సస్పెండ్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి ఇప్పటికే హెచ్చరించడం జరిగిందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయల విలువైన పనులు చేపడుతున్నామన్నారు.. ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు . ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో రూ.1600 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చారని, పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందిం చారన్నారు. ప్రజలపాలిట శాపంగా మారిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేశామన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళికి అందించామన్నారు. రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరు స్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ జాన్ మోషే, పలువురు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఆశా జ్యోతి - ఆశ్రమం హాస్పిటల్ మెడికల్ క్యాంపు కు విశేష స్పందన



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 4 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని ఆశాజ్యోతి హాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ, ఆశ్రమం హాస్పిటల్ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన మెడికల్ కాంప్ కు విశేష స్పందన లభించింది. ప్రతీ సోమ, గురువారాలలో ఆశ్రమం హాస్పిటల్ సౌజన్యంతో ఆశాజ్యోతి హెూం లో అన్ని విభాగాల వైద్య నిపుణులు పాల్గొని, పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ జరుగుతుందని, ఆ మేరకు అశ్రమం హాస్పిటల్ డైరెక్టర్ రతీదేవి పెద్దమనసుతో తమ సిబ్బందికి సూచించారని మాధవీలత వివరించారు.డాక్టర్ రతీదేవి ఆదేశాలతో ప్రతి సోమవారం మరియు గురువారం నిర్వహించే మెడికల్ క్యాంప్, పరీక్షలు మరియు మందుల పంపిణీ లో భాగంగా ఆశా జ్యోతి లో మెడికల్ క్యాంప్ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జే రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ క్యాంప్ లో ప్రధాన నిపుణులు అయిన ఆశ్రమం హాస్పటల్ డాక్టర్స్ శ్రావణి , డాక్టర్ షాహిద్ మరియు ఆశాజ్యోతి హాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ మాధవీలత మరియు సిబ్బంది అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు. ఇలాంటి మెడికల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలని మాధవీలత కోరారు. ఈ కార్యక్రమంలో పెదపాడు సిడిపిఓ రాజశేఖర్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పుచ్చల వెంకటేశ్వరరావు , హైమావతి , రాజేశ్వరరావు మరియు సంస్థ ప్రెసిడెంట్ మరీదు వెంకటస్వామి, ఆశ్రమ హాస్పిటల్ పీ అర్ ఓ లు దుర్గా ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో)గా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని డీఆర్‌వో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న ఎం.లక్ష్మీనరసింహం. నూతన డీఆర్‌వోకు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనాతో పాటు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

-విజయవాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :

# అభివృద్ధి ప్రదాత బోనబోయిన శ్రీనివాస్ మీద ఉన్న నమ్మకంతో... బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తాం..

● ది గుంటూరు కో-పరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోన బోయిన శ్రీనివాస్ యాదవ్ అభినందన సభలో బీసీ నేత పి ఎల్ పి యాదవ్



మాట్లాడుతున్న గుంటూరు అర్బన్ బ్యాంక్ చైర్మన్ శ్రీ బోన బోయిన శ్రీనివాస్ యాదవ్



ప్రసంగిస్తున్న బి. సి.నేత పి.ఎల్. పి.యాదవ్

**మార్కాపురం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మార్కాపురం వంటి వెనుకబడిన ప్రాంతంలో ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 16 వ శాఖ ఏర్పాటు చేసిన చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అభినందనీయులని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నికల్ లక్ష్మీ ప్రసాద్ యాదవ్ తెలిపారు. 75 సంవత్సరాల క్రితం నెలకొల్పబడినటువంటి బ్యాంక్ పనితీరుతో 300 కోట్ల రూపాయల డిపాజిట్ నుండి శ్రీనివాస్ యాదవ్ తనదైన శైలిని చూపి వివిధ వర్గాల వారి యొక్క సహకారాలను తీసుకుని 965 కోట్ల డిపాజిట్ దాకా పెంచినటువంటి శ్రీనివాస్ యాదవ్ కు బి. సి.సంఘాల ఆధ్వర్యంలో ఘనసత్కారం జరిగింది. మార్కాపురం బీసీ భవన్ లో జరిగినటువంటి ఘన సత్కార కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రంగస్వామి గౌడ్, సంఘ అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ లతోపాటు పలువురు బీసీలు పాల్గొని దుస్సాలువులతోనూ, గజమాలతోనూ సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బి. సి.నేత,ప్రముఖ సేవతత్పరులు,న్యాయవాది పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ కేంద్రంలో



ఏర్పాటు చేయబడినటువంటి బ్యాంకు పురోభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజల యొక్క వ్యాపార వర్గాల యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తమ వంతు కర్తవ్యం గా తాము కూడా శ్రీనివాస్ యాదవ్ మీద ఉన్న నమ్మకంతో బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి. సి.సంగీయులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం వేళ.. భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు..

● శ్రీ కొండాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి రవీంద్ర, ఎంపీ బాలసౌరి..



**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** భక్తులు పరమ పవిత్రంగా భావించే కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గుడివాడలోని ప్రధాన ఆలయాల్లో తెల్లవారుజామున 4 గంటల నుండి నిరంతర దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా గుడివాడలో ప్రధాన శైవ క్షేత్రాలలో స్వామివారిని భక్తులు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు సమర్పించుకుంటున్నారు. మహిళ భక్తులు ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోయాయి.



**వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన మంత్రి రవీంద్ర.. ఎంపీ బాలసౌరి :** పవిత్ర కార్తీకమాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని.. ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారిని మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి సోమ వారం ఉదయం దర్శించుకొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు మంత్రి రవీంద్ర మరియు ఎంపీ బాలసౌరీలకు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. పవిత్ర కార్తీక మాసంలో అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుబిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

# ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుంది : మాజీ ఎమ్మెల్యే రావి

● ధనియాల పేటలో రోడ్లు.. డ్రైనేజీల సమస్య పరిష్కరిస్తున్న.. ఎమ్మెల్యే రాము చిత్రపటానికి.. క్షీరాభిషేకాలు నిర్వహించిన స్థానిక ప్రజలు.. ● 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ధనియాలపేట ప్రజల కష్టాలను పరిష్కరిస్తున్న.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిజమైన ప్రజానేత: ధనియాలపేట నివాసితులు..





**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** స్థానిక 30వ వార్డు పరిధిలోని ధనియాల పేట కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషితో మూడు కోట్ల నిధులు మంజూరు కావడంతో.. స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించిన రాముకు.. స్థానిక నివాసితులు ధన్యవాదాలు తెలియజేస్తూ... కూటమి నేతలతో కలిసి కృతజ్ఞతపూర్వక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము చిత్రపటానికి క్షీరాభిషేకాలు నిర్వహించిన ధనియాలపేట ప్రజలు... మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మరియు కూటమి నేతలకు మిఠాయిలు తినిపించారు. 20 ఏళ్ల ఎదురుచూపులకు నేడు తెరపడిందని.. ఇంటింటి పర్యటనలో కాలనీ ప్రజల కష్టాలు చూసి..తమకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రోడ్ల సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని స్థానిక నివాసితులు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల వ్యవధిలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు వెళుతున్నామని కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. 20 ఏళ్ల పాటు నమ్మి గెలిపించిన వ్యక్తి దగా చేయడంతోనే... గుడివాడ ప్రజలు ఇప్పటివరకు కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో గుడివాడ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్, రామిదేని వేణుబాబు, మజ్జాడి నాగరాజు, వంగపండు ఆదినారాయణ, నిమ్మగడ్డ సత్యసాయి, కడియాల గణేష్, దేవాది నాగేశ్వరరావు, పోలాసి ఉమా, సయ్యద్ జబీన్, పలువురు కూటమి పార్టీల నాయకులు, ధనియాల పేట నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ సమస్య పై స్పష్టతతో పరిష్కారం చూపండి..

● పరిష్కారంలో పారదర్శకత, నిబంధనలు పాటించండి.. ● జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



**విజయవాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై పూర్తి స్పష్టతతో పరిష్కరించినప్పుడే అర్జీదారులు సంతృప్తి చెందడంతో పాటు అర్జీలు పునరావృతం అయ్యే అవకాశం ఉండదని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్య పై స్పష్టత కలిగినప్పుడు అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించగలుగు తారన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని పారదర్శకత, నిబంధనలను పాటిస్తూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శకంగా పరిష్కారం ఉండాలని, గడువుతీరిన అర్జీలు ఏ స్థాయిలోను పెండిరగ్ ఉండరాదన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నేరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ నిధి మీనా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 124 అర్జీలు అందగా.. వీటిలో రెవెన్యూ- 64, పోలీస్- 15, యంఎయుడి-15, పంచాయతీరాజ్-2, కోపరేటివ్ - 2, హెల్త్-3, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, ఉపాధి హామి -1, పౌర సరఫరాలు-3, మార్కెటింగ్-3, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ -2, సర్వే -1, ఎ్టటజ్ - 1, ఉన్నత విద్య -1, దేవాదాయ - 1, ట్రజరీస్ - 1, ఉపాధి కల్పన - 1, కార్మిక శాఖ -1, స్కిల్ దవలప్‌మెంట్ -1 పరిశ్రమలు -1, బ్యాంకు సంబంధిత -1 ఏపిసిపిడిసిఎల్ -2, మైన్స్ అండ్ జియాలజీ -1 అర్జీలు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మి నరసింహం, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డియంఅండ్‌హెచ్‌వో యం. సుహాసిని, సివిల్ సప్లయి డియం టి. సతీష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. బాలాజి కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి పి. జ్యోతి, డా. ఎన్‌టిఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ డా. జె. సుమన్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వారణాశీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం..



**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణ ప్రముఖులు హోమియోపతి వైద్య నిపుణులు వారణాసి గాయత్రి ప్రసాద్ కుమారుడు వారణాశీ మురళీకృష్ణ ప్రసాద్ 42వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగ మిత్ర గురువులు కె. డి వి ఎన్ శ్రీనివాస్, గుడివాడ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి కొత్త సుబ్బారావు లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల మునీంద్ర, మాకుల సత్యం, కుంభం నాగమణి, జి ఈశ్వరి, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..




**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** సోమవారం గుడివాడ ప్రభావతి గార్డెన్స్ లో కీ॥ శే॥ డాక్టర్ తిపిర్నేని లక్ష్మీ పెరుమాళ్లు, కీ॥ శే॥ ప్రభావతి మరియు కీ॥ శే॥ సి.సి.రాయన్ ల జ్ఞాపకార్థం, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి, అవుటపల్లి వారిచే, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మెడికల్ క్యాంపులో 120 మంది వైద్య సేవలను పొందారు. జనరల్ మెడిసిన్ విభాగం నుండి డా॥ సుధీర్, డా॥ అభిజ్ఞాన్ మిశ్రా, ఆర్థో విభాగం నుండి డా॥ సాయినాథ్ లు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టిఎన్ రాజశేఖర్, మెడికల్ క్యాంపు కన్వీనర్ డాక్టర్ సి సూర్యచంద్రరావు ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి నరేష్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ వై నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు కె వెంకటేశ్వరరావు, సభ్యులు ఎ ప్రేమ్‌చంద్, ఎ.వి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పెట్టుబడి సాయం అందించాలి - పి.జమలయ్య

● కవులూరు లో రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ఏపి కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య



**జి.కొండూరు,నవంబర్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం మేరకు తక్షణమే రైతులు,కౌలురైతుల కు పెట్టుబడి సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఆందోళన కార్యక్రమా లలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామ సచివాలయం వద్ద పెట్టుబడి సాయం అందించాలని కోరుతూ రైతులు సోమవారం ఆందోళ చేపట్టారు. అనంతరం గ్రామ సచివాలయ ఉన్నతా ధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి.జమలయ్య మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భం గా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారన్నా రు.కాని ఖరీఫ్ సీజన్ పూర్తయి రబీ కూడా ప్రారంభమైనా నేటికీ పెట్టుబడి సాయం రైతాంగానికి అందించడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోవ డం బాధాకరమన్నారు.గత ప్రభుత్వాల విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం సుమారు రూ-2.45 లక్షల అప్పుల్లో కూరుకుపోయిందన్నా రు. ఖరీఫ్ సీజన్ లో వచ్చిన భారీ వరదల వల్ల పంటలు దెబ్బ తిని రైతాంగం ఆర్థికంగా నష్టపోయారన్నారు. వీరికి అందిన పరిహారం నామ మాత్రమే అని తెలిపారు.ఖరీఫ్ సీజన్లో తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను రద్దు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖరీఫ్ సీజన్ లో రాయలసీమ జిల్లాలో కరువు రాగా, కోస్తా జిల్లాలో వరదలు వల్ల లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిని అపారంగా నష్టపోయి-ఎన రైతాంగం పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నిధులు విడుదల చేసి రైతులు,కౌలురైతుల ఖాతాలో జమ చేలన్నారు.మరోవైపు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం గత ఐదు సంవత్సరాలుగా అటకెక్కింద ని, ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వెనుకబడి ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతో పాటు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను రాబోయే బడ్జెట్ లో కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 40వేలకు పైగా చెరువులు ఉన్నాయని,ఉత్తరాంధ్ర జిల్లాలో అత్యధికంగా 21 వేలకు పైగా చెరువులు ఉన్నాయని వెల్లడించారు. గత అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీసం మరమత్తుల కు నోచుకోలేదని చెరువుల పునరుజ్జీవ నానికి దృష్టి సారించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో పలు జిల్లాల్లో సెజ్ ల పేరుతో పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతుల నుంచి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్ని టికీ పంటల భీమా ప్రీమియం ను ప్రభుత్వమే భరించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రబీలోనై నా కౌలురైతులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం షూరిటీ లేని పంట రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఎన్టీఆర్ జిల్లా కౌలురైతుల సంఘం అధ్యక్షులు బుడ్డి రమేష్,రైతు నాయకులు గరిమెళ్ళ శంకర్రావు,బొర్ర బాబురావు జె.ప్రసాదరావు, గరికపాటి రవి, గరిమెళ్ళసాంబశివరావు, జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ -11వ వార్డ్‌లో ఘనంగా గర్మీ షరీఫ్ జెండా పండుగ..


● పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ..



**గుడివాడ,నవంబర్ 4 (వార్తాప్రభ) :** స్థానిక 11 వార్డ్ నందు షాహే నూర్ జెండా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్మీ షరీఫ్ జెండా పండుగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు లు పాల్గొనీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు లింగం ప్రసాద్, సిహెచ్. జగన్మోహనరావు, గోర్జి సింహాచలం, కడియాల గణేశ్ లు.. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలాసీ ఉమా, శేషు.. కమిటీ సభ్యులు యసీన్, బాజి బుడ, సయ్యద్ జబిన్, అబిలా, అన్వర, తసీమ్ మరియు టీడీపీ నాయకులు మోబీన్, ఆస్మ, రషీద్ బేగ్, మల్లిక, తులసీ రాణి, మైనార్టీ పెద్దలు బజని, ఇబ్రహీం, చాన్ బాష, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

● ఆరుగురు లబ్ధిదారులకు రూ.4.58 లక్షలు మంజూరు.





**మైలవరం,నవంబర్ 4 (వార్తాప్రభ) :** మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సోమవారం వారికి అందజేశారు.మైలవరం పట్టణంలో జరిగిన ఓ కార్యక్రమంలో మొత్తం 6గురు లబ్ధిదారులకు రూ. 4,58,965లను చెక్కుల రూపంలో అందజేశారు. మైలవరం గ్రామానికి కు చెందిన మాదాసు మౌనిక కు రూ. 2,23,086లు, జూలూరు హైమావతికి రూ. 53,992లు, పొందుగల గ్రామానికి చెందిన ఎస్.కె శివ మస్తాన్ కు రూ. 18,819లు, మైలవరం గ్రామానికి చెందిన భోగ్య మోక్షజ్ఞ కు రూ. 92,283లు,గంట సావిత్రి కి రూ. 40,000 లు గణపవరం గ్రామానికి చెందిన గుంటక శ్రీమన్నారాయణకు రూ. 30,785 లు మంజూరయ్యాయి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188